

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి : 5 సంచిక : 193 బుధవారం 24- 04 - 2024 ఎడిటర్ : బరిగెల శివ ■ పేజీలు : 9 ■ వెల : 5.00

పబ్లిషర్స్ : తెలంగాణ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూర్, తమిళనాడు చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


## కాంగ్రెస్‌ను గెలిపించాలి

- సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

బీజేపీ నాయకురాలు డీకే అరుణపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆమె ప్రధాని మోదీ చేతిలో కత్తి అయ్యి పాలమూరు కడుపులో పొడుస్తున్నదని ఆరోపిం చారు. పార్లమెంట్ ఎన్నికలప్రచారంలో భాగంగా మంగళవారం కొడంగల్ నియోజకవర్గంలో ఆయన మాట్లాడారు. డీకే అరుణ నీకు నాకు పోటీ ఏంటి? నీ దగ్గర ఉన్నదేంటి నేను ఆశించేది ఏంటని ప్రశ్నించారు.మోదీ పంచన చేరి పాలమూరు అన్యాయం చేస్తున్నావని పేర్కొన్నారు. కృష్ణా జలాలను మద్దూరు రాకుండా డీకే అరుణ అడ్డుకుందని విమర్శించారు. పీసీసీ పదవి, సీఎం పదవిని కొడంగల్ బిడ్డకు కాంగ్రెస్ ఇచ్చిందన్నారు. రోజుకు 18 గంటలు కష్టపడుతూ అందరి సమస్యలు తీరుస్తున్నానని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రచారం కూడా చేయలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ వేయడానికి ఒకసారి వచ్చి మళ్లీ రాలేదు. కానీ, పార్లమెంట్ ఎన్నికలకోసం ఇప్పటికే కొడంగల్‌కు 5 సార్లు వచ్చానని పేర్కొన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు.


## ఎన్నికల్లో ఓట్లు వేయం



**కోటపల్లి, జై భీమ్ న్యూస్:**

ఎన్నికలప్పుడే నాయకులు గ్రామానికి వచ్చి హామీలు ఇస్తారని, అనంతరం హామీలను నెరవేర్చడం లేదని మండలంలోని రాజా రం గ్రామస్థులు వాపోయారు. అందుకే ఈసారి జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు వేయమని వారు తీర్మానించారు. దశాబ్దాలుగా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో గ్రామస్థులంతా మంగళవారం మా మిడితోటలో సమావేశం ఏర్పాటు చేసుకుని ఓట్లు వేయవద్దని తీర్మానించారు. రాజారం గ్రామపంచా యతీలో రాజారం, కొత్తపల్లి రెండు గ్రామాలు ఉం డగా సుమారు 952 మంది ఓటర్లు ఉన్నారు. గ్రామానికి రహదారి మంజూరైనా రిజర్వు ఫారెస్టు పేరుతో పనులను అర్థంతరంగా నిలిపివేశారు. దీంతో గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోగా ఆటోలు, ఇతర ప్రైవేటు వాహనాల ద్వారా రాకపోకలు సాగిస్తున్నారు. వర్షాకాలంలో బాహ్య ప్రపంచంతో సంబంధాలు లేకుండా పోతాయని గ్రామస్థులు వాపోయారు. గ్రామంలో ప్రాథమిక విద్య అందు బాటులో ఉండగా హైస్కూలు విద్య కోసం 6 కిలో మీటర్ల దూరంలో ఉన్న దేవులవాడ ఉన్నత పాఠ శాలకు వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. గ్రా మంలో ఎవరైనా అనారోగ్యం పాలైతే అంబులెన్స్ వచ్చే పరిస్థితి లేదని, అలాంట ప్పుడు తాము ఎందుకు ఓట్లు వేయాలని ప్రశ్నించారు. ప్రా ణహిత, గోదావరి నదులు తలాపునే ప్రవహిస్తున్నా తాగు నీటి సౌకర్యం లేకుండా పోయిందన్నారు. ఓట్లకు వచ్చే నాయకులు హామీలు ఇస్తున్నారే కానీ సమస్యలు తీర్చడం లేదన్నారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఓట్లు వేయమని, ఎన్నికలు బహిష్కరిస్తున్నట్లు గ్రామ స్థులు ప్రకటించారు.





# వారణాసిలో.. ఓరుగల్లు హవా

**వారణాసి, జై భీమ్ డెస్క్**

దేశరక్షణ కోసం దేనికైనా సిద్ధమేనంటున్న నవయువకుడు శివ పోరాటం నమ్మశక్యంగా లేదు. జై భీమ్ సంస్థ దేశం నలుమూలల వ్యాప్తి చెందుతున్నందున ఉత్తరప్రదేశ్ లోని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ రాజ్యంలో వారణాసిలో పోటీలో నిలుస్తున్న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో నిలుస్తూ దేశవ్యాప్త రాజకీయాల్లో చర్చ నియాంశమైన వ్యక్తిగా చరిత్రలోకెక్కాడు.తన పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థిత్వాన్ని బలపరచాలని వారణాసిలో ప్రచారం కొనసాగిస్తున్న బరిగెల శివకు ప్రభుత్వ ఉద్యోగులు న్యాయవాదుల సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతూ అభినందించారు.దేశ ప్రయోజనం కొరకు సామాన్య యువకుడు పడుతున్న పాట్లను దేశంమొత్తం గమనిస్తుందని వారణాసి న్యాయవాదులు అంటున్నారు.భారతదేశ సార్వభౌమాధికారాన్ని, లౌకికవాదాన్ని ,ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని,బలపరచడం కోసం బరిగెల శివ కొనసాగిస్తున్న ప్రయత్నాలకు మేధావులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.దేశ రాజకీయాల్లో నరేంద్ర మోదీ ప్రధాన నాయకునిగా చేస్తున్న ప్రచారాలను దేశప్రజలు గమనించాలన్నారు.దేశ ప్రయోజనాల దృష్ట్యా గత 10 సంవత్సరాలలో దేశంకోసం బీజేపీ చేసిన అభివృద్ధిని ప్రచారంలో ప్రజలకు తెలియజేస్తూ ఓట్లు అడగాలని సందేశించారు. దేశ సంస్కృతిని భారంగా మలిచి బాధ్యతలేని పరిపాలనకు తెరలేపిన ప్రతి నాయకుల్ని దేశ ప్రజలు ఓడించి తీరాల్సిందేనని తన భావన వ్యక్తంచేశారు. వెనకబడిపోయిన దేశాన్ని అభివృద్ధి పదమంటూ ప్రచారం చేస్తున్న జాతీయస్థాయి నాయకులను చూస్తుంటే బాదేస్తుందన్నారు. రాజకీయ ఎన్నికల్లో గెలుపోటముల కన్నా ప్రత్యర్థి బలాబలాలను,ప్రజలకు చేస్తున్న పరిపాలనను దేశవ్యాప్తంగా ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత పత్రికా,టీవీ రంగం వ్యవస్థాపకునిగా తన పైనుందన్నారు.దేశ రాజకీయాల్లో ఈవీఎంల వివిప్యాడ్ పర్యవేక్షణ రాష్ట్రాల వారీగా ఎన్నికల కమిషనర్స్ జిల్లాలవారిగా ఎన్నికల అధికారులు వచ్చే పకడ్బందీగా పర్యవేక్షించబడాలని తెలిపినారు.తను పోటీలో నిలుస్తున్న వారణాసిలో బహుజనప్రజలు తనకు సంఘీభావం తెలపాలని వేడుకున్నారు.

- మోదీపై కొనసాగుతున్న బరిగెల శివ పోరాటం.
- అధికారులు విస్మయమొందేలా శివ ఆకర్షణ.
- వామ్మో వారణాసి రాజకీయ వేడికి సెంటర్ ఆఫ్ అట్రాక్షన్.
- తెలంగాణ యువకుడికి వారణాసిలో ప్రజాధరణ.
- ప్రధాని మోదీపై పోటీలో నిలవడమే బరిగెల శివ ప్రధాన సాహసం.
- దేశ రక్షణ కోసం దేనికైనా సిద్ధమేనంటున్న శివ.
- వారణాసి ప్రజలు గొప్ప ప్రతిభావంతులు.
- దేశం నలుమూలల జై భీమ్ సంస్థ వ్యాపిస్తుంది.







# కరీంనగర్ కాంగ్రెస్‌కు కంచుకోట

**కరీంనగర్ జిల్లా, జై భీమ్ న్యూస్:**

ఇందిరా భవన్‌లో డిసిసి అధ్యక్షులు మాన కొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ పెద్దల సూచన మేరకు పార్టీ నాయకత్వం ఏకగ్రీవంగా వెలిచాల రాజేందర్ నామినేషన్‌లో పాల్గొన్నారు ఈరోజు రేపో పార్టీ అభ్యర్థి అధికారిక ప్రకటన వస్తుంది మొదటి దశ ఓటింగ్ తరువాత నరేంద్ర మోడీ వెన్నులో వణుకు పుడుతుంది 10 సంవత్సరాల బీజేపీ పాలనలో ఏం చేసిందో చెప్పుకునే పరిస్థితిలో లేరు దేశంలో ఉన్న సంపద కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తె సంపద నేరుగా ముస్లిం లకు పంచుతారని చెప్తున్నాడు నిన్న కాంగ్రెస్ పార్టీ పాంచ్ న్యాయ్ లో దేశ వ్యాప్తంగా కుల గణన చేస్తామని చెప్పింది కుల గణన జరిగితే ఎస్సి, ఎస్టీ ,బీసీలకు న్యాయం జరుగుతుందని భావించింది ప్రధాని మోడీ మీ ఇల్లు గుంజుకుంటారు మీ బంగారం మీ సంపద గుంజుకుంటారని మాట్లాడుతు న్నారు దేశ జనాభా కి న్యాయకత్వం



వహించాల్సిన వ్యక్తి దేశ సార్వభౌమత్వా నికి విఘాతం కలిగిస్తున్నారు దీని మిద సుప్రీం కోర్టు సుమోట గా స్వీకరించాలి దీని మీద విచారించాలని కోరుతున్న దీని మిద కరీంనగర్ లోక్ సభ ప్రజలు ఆలోచించాలి కాంగ్రెస్ 50-60 సంవ త్సరాలు దేశంలో పాలించింది దేశంలో ఏ మతస్థులకు కూడా అన్యాయం జరిగే లా వ్యవహరించలేదు అందరికీ అన్నీ వర్గాల న్యాయం జరిగే ప్రయత్నం చేసింది 85 శాతం ఉన్న హిందువులకు కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందా..? వారికి వ్యతిరేకంగా ఏమైనా నిర్ణయం తీసుకుందా..?మోడీ ని అడుగుతున్న దేశంలో ఉన్న ప్రజలకు హిందువులకు మరింత మేలు జరుగుతుందని ,మరింత మార్పు జరుగుతుందని నమ్మి 30 సంవత్సరాల తరువాత ఎవరి సహకార లేకుండ ప్రభుత్వం ఏర్పాటు

2లో..

## మల్కాజిగిరి అభివృద్ధి బాధ్యత నాదే

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్:**



మల్కాజ్‌గిరి అభివృద్ధి నా భాధ్యత అంటూ ప్రజలకు మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ హామీనిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి నాలుకకు నరం లేకుండా హామీలు ఇస్తున్నారని, ఆగస్టులో తప్పకుండా రైతు రుణమాఫీ చేస్తానంటూ నమ్మబలికిస్తున్నా డని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా తెలిసిన వాడిగా నమ్మలేకపోతున్నానని ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం మల్కాజిగిరి వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని బండచెరువు మార్నింగ్ వాకర్స్‌తో సమావేశం అనంతరం తరుణ ఎవెన్యూ గేటెడ్ కమ్యునిటీ నిర్వాహకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఈటల మాట్లాడారు. లిక్కర్ పై వచ్చే ఆదాయం పాజిటివ్ ఆదాయం కాదని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే లక్షల కోట్ల నిధులు కావాలని, ఆదాయం లేకుండా ఏ విధంగా హామీలు అమలు చేస్తారో ప్రజలే ఆలోచించాలని ఈటల రాజేందర్ అన్నారు. ఎలక్షన్ ఓరియంటెడ్ తప్ప పీపుల్స్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్ గురించి రేవంత్‌రెడ్డి ఆలోచన చేయడం లేదని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, నాయకులు వికే మహేష్, తరుణ ఎన్‌క్లేవ్ గేటెడ్ కమ్యునిటీ ప్రతినిధి జయకుమార్‌లతో పాటు పలువురు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఎంపీ బరిలో నరేష్



**జై భీమ్ న్యూస్, పెద్దపల్లి**

02 పెద్దపల్లి ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి ఐదవ రోజైన మంగళవారం లిస్వతంత్ర అభ్యర్థిగా లితాళ్ల పల్లి నరేష్ రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్.ముజామ్ముల్కన్ కు ఒక్క సెట్ల నామినేషన్ పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి సురేష్ జై భీమ్ టీవీ రిపోర్టర్, ముక్క సదానందం,కే సతీష్, టీ సంపత్ తదితరులు పాలొగొన్నారు

# కరీంనగర్ కాంగ్రెస్‌కు కంచుకోట

మొదటిపేజీ తరువాయి

చేసుకునే మెజారిటీ మీకు ఇచ్చారు

నేను కూడా హిందువుని ఈ దేశంలో ఉన్న హిందువులకు ప్రత్యేకంగా మీరు తీసుకున్న నిర్ణయం ఎంటి..? ప్రత్యేకించి హిందువులకు రక్షణ హిందువులకు ఇచ్చిన ఆర్థిక రాజకీయ సామాజిక ఈ సమాజంలో వారి భాగస్వామ్యం ఏం ఇచ్చారు. దేశంలో దళిత వర్గాలకు ,బడుగు బలహీన వర్గాలకు దేశ జన గణన జరగాలని ఏం ఇచ్చారు 2010 లో జన గణన బయటపెట్టాలని డిమాండ్ చేస్తే సుప్రీం కోర్టు లో అఫిడవిట్ దాఖలు చేసి బలహీన వర్గాలకు అన్యాయం చేసిన వారు మీరు కాదా..? బలహీన వర్గాలు హిందువులు కాదా..? వ్యాపారస్తుల పార్టీ బీజేపీ పేదలకు దళితులకుబడుగు బలహీన వర్గాలకు వ్యతిరేక పార్టీ ఫ్యూడల్ మనస్తత్వం ఉన్న పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ ప్రజలు చైతన్యవంతులు కచ్చితంగా ఆలోచన చేస్తారు ప్రజాస్వామ్య బద్ధంగా అన్ని వర్గాలకు న్యాయం చేసింది. మన్మోహన్ సింగ్ గతంలో ఎస్సి, ఎస్టీ ,బీసీ ,మైనార్టీలకు న్యాయం జరగాలని మాట్లాడిన మాటలను వక్రీకరిస్తున్నారు. దేశ సార్వభమత్ర్వానికి సంబంధించి దేశ ఐక్యతకు ఇందిరా గాంధీ , రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలర్పించారు. మేము వస్తె లు బంగారం దోచుకుంటామని ప్రధాని అన్యాయంగా మాట్లాడుతున్నారు విశ్వ గురువు అంటే ప్రధానికి సిగ్గు అనిపించడం లేదా ఇంత పెద్ద మెజారిటీ తో గెలిపిస్తే దేశంలో హిందువులకు 10 ఏళ్లలో ఏం చేశారు మోడీ సమాధానం చెప్పాలి హిందువులకు కూడా ఉద్యోగాలు కావాలి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు ఎందుకు ఇవ్వలేదు 15 శాతం మైనర్టీలది తీసేస్తే కోటి 70 లక్షల భాగం హిందువులదే కదా వారి పేరు చెప్పి హిందువులను ఎందుకు కొడుతున్నావ్ ఉపాధి అవకాశాలు ఏమయ్యాయి రైతులకు ఏం ఇచ్చావు..వారు కూడా హిందువులే కదా రైతుల చట్టాలు తెచ్చి వందలాది మంది రైతులకు చనిపోవడానికి కారణం మీరు కదా కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో 22 పంటలకు గిట్టుబాటు ఇస్తే మీరు 23 వ పంటకు ఎందుకు ఇవ్వలేదు రైతుల ఆదాయం రెట్టింపు చేస్తా అన్నావు గా అభద్రతాభావం ఉత్తర భారతదేశంలో వస్తున్న లెక్కలు చూసి బయపడుతున్నారు హర్యానా లో బీజేపీ వాళ్ళని రానివ్వడం లేదు ఇది ప్రజాస్వామ్యం కాదనుకుంటే కొద్ది రోజులు మీ నియం తృత్వం నడుస్తుండచ్చు తరువాత ప్రజాస్వామ్య నడుస్తుంది స్థానిక ఎంపి ఐపీఎల్ గురించి మాట్లాడుతున్నారు కరీంనగర్ , సిరిసిల్ల డిసిసి అధ్యక్షులు షెడ్యూలు వేసుకొని ప్రతి మండలాలకు సమావేశాలు ఏర్పాటు చేస్తాం కరీంన గర్ సీటు గెలవబోతున్నం సీఎం రేవంత్ రెడ్డి కూడా వస్తు న్నారు. జాతీయ నాయకత్వం కూడా వస్తుంది.ఈ రెండు పార్టీల నేతలను ప్రజలు తిరస్కరించారు కొత్త అభ్యర్థి చదు వుకున్నవారు రాజేందర్ రావుని గెలిపించండి మీరు ఇంకా టెస్ట్ మ్యాచ్ ఆడుతున్నారు. మేము 20-20 ఆడుతాం 25 00 బూత్‌ల లో అన్ని గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 100 శాతం బూత్ లలో కాంగ్రెస్ మెజారిటీ రావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం మా బూత్ ప్రతినిధి అక్కడ గెలవడానికి ఆరోగ్య శ్రీ 10 లక్షలు ,మహిళలకు ఉచిత బస్సు,500 కి గ్యాస్ ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. నియోజకవర్గానికి 3500 ఇళ్లు ఇస్తాం ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేస్తాం అని అన్నారు వచ్చే వర్షాకాలపు పంటకి 500 బోనస్ ఇస్తున్నాం వీటన్నిటినీ ప్రజల్లోకి తీసుకెళ్తామ బీజేపీ బిఆర్ఎస్ లలో ఉన్న ప్రజాస్వామ్య వాదులు కాంగ్రెస్ కి మద్దతు ఇవ్వండి నాకు ఎవరితో విబేధాలు లేవు అని తెలిపారు.

## నీ ప్రతిభ తెలుసుకో... ముందుకు సాగిపో..!

జీవితాన్ని నిర్ణయించేది 100 మార్కులు కాదు
నీ లైఫ్ ఇంతే అని చెప్పేది ఒక్క ఆన్సర్ షీట్ కాదు
లైఫ్ అక్కడే ఆగిపోకూడదు.... నీలో నీకు తెలియని ఒక ప్రతిభ ఉంటుంది.. అది తెలుస్కొని ముందుకు సాగిపో..
ఇప్పుడు నిన్ను ఎగతాళి చేసిన వాళ్ళే..
భవిష్యత్తులో నీ మిందు చేతులు కట్టుకొని నీ సహాయం కోసం నిలబడుతారు.... ఒక గోల్ పెట్టుకొని దాని కొరకు కష్టపడు విజయం నీ సొంతం అవుతుంది... అంతే కానీ ఇప్పుడే లైఫ్ అంత అయిపోయిందని ఏం చేయలేవుని నీకు నువ్ ఆత్మ హత్య చేసుకుంటున్నావ్. అది కరెక్ట్ కాదు. లైఫ్ లో చాలా దారులు ఉంటాయి ఒక దారిలో నువ్ ఫెయిల్ అయితే ఇంకో దారిలో పాస్ అయ్యి చూడు లైఫ్ ఎంత ఈజీ అనిపిస్తుందో... జీవితాన్ని జీవించడం చాలా కష్టం అనుకుంటారు కానీ జీవించడం చాలా ఈజీ ఒక్కసారి ఆలోచించు..
బయపడకు...
అడుగు వెయ్యి ముందుకు...

కవిత రచయిత
**టీ. క్రాంతి కుమార్**
- హన్మకొండ జిల్లా, జై భీమ్ న్యూస్

# మానేరు వాగుపై కూలిన వంతెన



**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉండి తెలంగాణను అన్నిరంగాల్లో అభివృద్ధి చేశామని,రోడ్లు, వంతెనలు,చెక్ డ్యామ్‌లు నిర్మించామని చెప్పుకున్న బీఆర్ఎస్ పాలకుల వైఫల్యాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఆ పార్టీ అధికారంలో ఉండగానే గతేడాది అక్టోబర్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయాయి.దీనిపై ఒకవైపు విచారణ జరుగుతోంది. తాజాగా అలాంటి నాసిరకమైన నిర్మాణ లోపమే తాజాగా మళ్లీ బయటపడింది. పెద్దపల్లి - జయశంకర్ భూపాలపల్లి జిల్లాల సరిహద్దులోని ముత్తారం,టేకుమట్ల మండలాల మధ్య మానేరు నది పై నిర్మాణం చేస్తున్న వంతెన సోమవారం రాత్రి వీచిన గాలికి కుప్పకూలింది.

**8 ఏళ్లుగా కొనసాగుతున్న నిర్మాణం**

పెద్దపల్లి జిల్లా ముత్తారం - జయశంకర్ భూపాలపల్లి జిల్లా మధ్య 2016లో హైలెవల్ వంతెన నిర్మాణం చేపట్టింది. అప్పటి మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, ఈటల రాజేందర్,ఈ వంతెనకు శంకుస్థాపన చేశారు. 8సంవత్సరాలు గడుస్తున్న వంతెన పనులు పూర్తి కాలేదు.కాళేశ్వరం ప్రాజెక్టు లోని బ్యారేజీలను మూడేళ్లలో నిర్మించిన బీఆర్ఎస్‌సర్కార్ వంతెన పనులు మాత్రం కొనసాగిస్తూ వచ్చింది. ఇప్పటికీ అసంపూర్తిగానే మిగిలిపోయింది.

**తేలిపోయిన నాణ్యత**

ఏళ్లుగా నిర్మిస్తున్న ఈ వంతెన నాణ్యత ఏపాటిదో ఒక్క గాలికి తేలిపోయింది. సోమవారం రాత్రి వీచిన గాలికి వంతెనలో మూడు పిల్లర్లపై ఉన్న గార్డర్‌లు కింద పడిపోయాయి. దీంతో నాణ్యతపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం,అధికారుల నిర్లక్ష్యంతో కాంట్రాక్టర్ నాణ్యత పాటించకపోవడంతో వంతెన కుప్పకూలిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేస్తున్నారు.

**పూర్తయ్యాక కూలి ఉంటే**

ఇలా నాసిరకంగా, నాణ్యత లేకుండా నిర్మించిన వంతెన నిర్మాణ పూర్తయి ఉంటే దానిపై వాహనాలు వెళ్తున్నప్పుడు కూలిపోతే తీవ్ర ప్రాణ నష్టం జరిగేదని రెండు జిల్లాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరుస ఘటనలతో బీఆర్ఎస్ హయాంతో చేపట్టిన నిర్మాణాల నాణ్యతను పరిశీలించాలని కోరుతున్నారు. వంతెన గార్డర్లు అర్ధరాత్రి కూలిపోవడం, ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం జరుగలేదు.

**నాడు వరదకు, నేడు గాలికి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని గర్మిల్లపల్లి- పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామాల మధ్య మానేరు వాగుపై నిర్మాణం మధ్యలో ఆగిపోయిన వంతెన గ్యాడర్లు (బెడ్లు) సోమవారం రాత్రి వీచిన గాలికి (ఓడేడు పరిధిలో) కూలిపోయాయి. శకలాలు తాత్కాలిక రోడ్డుపై పడ్డగా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గత జూలై నెలలో వరదలకు టేకుమట్ల రాఘవరెడ్డిపేట గ్రామాల మధ్యలోని చలివాగు పై నిర్మించిన వంతెన వరదకు కొట్టుకుపోవడం ఇప్పుడు గాలికి వంతెన కూలడం మండలంలో చర్చనీయాంశం అవుతుంది.

# కవిత జ్యుడిషియల్ రిమాండ్ పొడిగింపు

**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో నిందితురాలు, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తనయ,బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఈసారి కూడా ఊరట దక్కలేదు. ఆమె జ్యుడీషియల్ కస్టడీని ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు మరో 14 రోజులపాటు పొడిగించింది.నేటితో కస్టడీ ముగియడంతో తీహార్ జైలు నుంచి ఆమెను వర్చువల్‌గా కోర్టు ముందు ప్రవేశపెట్టారు. కస్టడీ పొడిగించాలంటూ ఇటు ఈడీ,అటు సీబీఐ కోరడంతో కోర్టు అందుకు అంగీకరించింది.

**బెయిల్ససేమిరా అన్న దర్యాప్తు సంస్థలు**

లిక్కర్ స్కాంలో తనను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అక్రమంగా మార్చి 15వ తేదీన అరెస్ట్ చేసిందని, తనకు బెయిల్ మంజూరు చేయాలంటూ కవిత ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా ముందు వాదనలు వినిపించారు.ఈడీ అడిగిందే అడుగుతోందని, చెప్పిందే చెబుతోందని కవిత తరఫు లాయర్లు వాదించారు.

**ఈడీ వాదనలు ఇలా**




ఇక ఈడీ తరఫున లాయర్లు తమ వాదనలు వినిపించారు. లిక?కర్ స్కాంలో రూ.100 కోట్ల లంచం ఇచ్చిందని తెలిపింది. కవిత ఆదేశాల మేరు మాగుండ శ్రీనివాస్‌రెడ్డి, రాఘవ రూ.25 కోటు? ఇచ్చారని తెలిపింది. లిక్కర్ పాలసీని తమకు అనుకూలంగా మార్చుకున్నారని పేర్కొంది. ఇండో స్పిరిట్ ద్వారా లంచాల సొమ్ము తిరిగి రాబట్టుకున్నారని వెల్లడించింది. అరుణ్ పిళ్లై కవితకు బినామీ, ఇండో స్పిరిట్‌లో 33.5 శాతం వాటా అరుణ్ పిళ్లై పేరు మీద కవిత తీసుకున్నారని వివరించింది. ఇక ఈ వ్యవహారంలో కవిత, కేజ్రీవాల్ మధ్య రాజకీయ అవగాహన ఉందని తెలిపింది. కవితకు బెయిల్ ఇస్తే సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉందని, కేసు విచారణ పురోగతిపైనా ప్రభావం ఉంటుందని ఈడీ తరఫు న్యాయవాది సీబీఐ ప్రత్యేక న్యాయస్థానాన్ని కోరారు. ఈమేరకు కేసు దర్యాప్తు పురోగతిని కూడా ఈడీ కోర్టుకు అందజేసింది. 60 రోజుల్లో కవిత అరెస్ట్‌పై చార్జిషీట్ సమర్పిస్తామని ఈడీ కోర్టుకు తెలిపింది. దీంతో మే 7 వరకు జ్యుడిషియల్ కస్టడీని పొడిగిస్తున్నట్లు సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చింది.


**కేజ్రీవాల్ కస్టడీ కూడా**

ఇదే కేసులో అరెస్ట్ అయి తిహార్ జైల్లోనే ఉన్న ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని కూడా రౌస్ అవెన్యూ కోర్టు మరో 14 రోజులు పొడిగించింది. కేజ్రీవాల్‌ను కూడా ఈడీ వర్చువల్‌గా కోర్టు ముందు హాజరుపరిచారు. మే 7న కేజ్రీవాల్‌ను తమ ముందు హాజరుపరచాలని కోర్టు ఆదేశించింది. కేజ్రీవాల్‌ను మార్చి 21న ఢిల్లీలోని అధికారిక నివాసంలో ఈడీ అరెస్టు చేసింది. జైల్లో తనకు ప్రైవేట్ వైద్యులతో ప్రత్యేక చికిత్స కావాలని కేజ్రీవాల్ వేసిన పిటిషన్‌ను ఢిల్లీ కోర్టు ఇప్పటికే కొట్టివేసిన విషయం తెలిసిందే.

# నిజాయితీ గల మోసగాడు రేవంత్

**నాగర్ కర్నూల్, జై భీమ్ న్యూస్**

లోకసభలో దద్దరిల్లే గొంతుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని.. ఆయనను పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపునిచ్చారు. అలంపూర్ తాలూక బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి కార్యకర్తల ఆత్మీయ సమావేశం మంగళవారం జరిగింది. సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో ఓడినా వెన్నంటి ఉండి ప్రోత్సహించిన నేతలు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో దురదృష్టవశాత్తు 39 స్థానాల్లో గెలిచామన్నారు. 14 స్థానాల్లో స్వల్ప ఓట్ల మెజారిటీతో ఓడిపోయామన్నారు. బీఆర్ఎస్ హయాంలో మంత్రులుగా చేసిన వారంతా ఒక్కొక్కరు పార్టీని వీడుతున్నారని.. ప్రస్తుత మన నాయకుడు నడవలేని స్థితిలో ఉన్నారన్నారు. కవితను నరేంద్ర మోదీ తీసుకుపోయాడని.. ప్రతిపక్షంలో ఉన్న నాయకులు అధికార పార్టీలోకి వెళుతున్నారన్నారు. కానీ, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. కేసీఆర్‌కు అండగా ఉంటామని బీఆర్ఎస్‌లోకి వచ్చారన్నారు.కేసీఆర్ వెయ్యి గురుకుల పాఠశాలలను కేటాయిస్తే అద్భుతంగా తీర్చిదిద్దారన్నారు. ఆయనను ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రస్తుతం సినిమాల్లో పార్ట్-1, పార్ట్-2లుగా వస్తున్నాయని.. అలాగే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే రుణమాఫీ అన్నాడని.. మోసగాడు పార్ట్-2 పార్లమెంట్ ఎన్నికలు వచ్చినందుకు ఆగస్టు15 న మళ్లీ రుణమాఫీ అంటున్నాడని విమర్శించారు. నిజాయితీ గల మోసగాడు రేవంత్‌రెడ్డి అన్నారు. 420 హామీలు ఇచ్చి గద్దెనెక్కాడని.. లంకె బిందెలు అనుకోని ఖాళీ బిందెలు అంటున్నాడన్నారు. మహబూబ్‌నగర్‌లో ప్రచారానికి వచ్చినప్పుడు సీఎంగా పని చేసిన కేసీఆర్‌ను నానా బూతులు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. మగాడివైతే రుణమాఫీ చేసి.. 46లక్షల ఆసరా పింఛన్లు, వంద రోజుల్లోనే చెప్పిన మాటలను మగాడివైతే చేయాలని సవాల్ విసిరారు. దేవుళ్ల సాక్షిగా సీఎం అబద్ధాలు చెబుతున్నాడన్నారు.నాగర్ కర్నూల్‌లో బీఆర్ఎస్ బలమైన అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని.. సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు. కేసీఆర్ పదేళ్లు ఉన్నప్పుడు సాగునీరు,



రైతుబంధు, 24 గంటల కరెంట్‌కు ఇబ్బంది లేదని.. కానీ, ఇప్పుడు ఒక్కరికొక్కరు రైతుబంధు పడ్డాయా? అని ఎక్కడ చూసినా ప్రజలు చర్చించుకుంటున్నారు. గత ప్రభుత్వం 30వేల ఉద్యోగాలు నోటిఫికేషన్ ఇచ్చిందని.. 100 రోజుల్లోనే ఇచ్చామని కాంగ్రెస్ నాయకులు ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. కృష్ణా జలాల్లో మా నీటి వాటా చెప్పాలని మొత్తుకున్న పట్టించుకోని ప్రధాని మోదీ పట్టించుకోలేదన్నారు. తెలంగాణకు ఏమిచేయని అసమర్థ ప్రధాని అని విమర్శించారు. ఇండ్లు కట్టిస్తామని.. 15లక్షలు పేదల ఖాతాల్లో డబ్బులు వేస్తామని చెప్పారని

గుర్తు చేశారు. మతం పేరుతో బీజేపీ రాజకీయాలు చేస్తుందని.. ఇంటింటికి అక్షింతలు ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. గతం గతః.. భవిష్యత్తు ఆలోచించు కొని ఓటేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కులం లేదు.. మతం లేదు.. తెలంగాణ గొంతుక ఉండాలంటే బీఆర్ఎస్‌ని ఆదరించాలని కేటీఆర్ కోరారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# ఎమ్మెల్యే నాయిని సమక్షంలో చేరిన బిఆర్ఎస్ లీగల్ సెల్ నాయకులు

- ఉమ్మడి వరంగల్ జిల్లా కోర్టులో ఖాళీ అయిన బిఆర్ఎస్ లీగల్ సెల్
- రేపు ముఖ్యమంత్రికి స్వాగతం పలికేందుకు సిద్ధమయినా న్యాయవాదులు

**హన్మకొండ జిల్లా, జై భీమ్ న్యూస్:**

రాష్ట్ర ముఖ్యమంత్రి చేబడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై హన్మకొండ జిల్లా బిఆర్ఎస్ లీగల్ సెల్ నాయకులు పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హన్మకొండ విశాల్ భవన్ లో పలువురు బిఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బిఆర్ఎస్ లీగల్ సెల్ నుండి సెంట్రల్ కమిటి, స్టేట్ కమిటీ బార్ కౌన్సిల్ మెంబర్%ఒ% జాతీయ మాదిగా న్యాయవాదుల ఫోరం చైర్మన్ జయకర్ మాదిగా, బిఆర్ ఎస్ పార్టీ లీగల్ సెల్ విభాగం ఉమ్మడి ఫౌండర్ నీల శ్రీధర్ రావు, అర్బన్ ప్రెసిడెంట్ సూరం నరసింహా స్వామి, సీనియర్ న్యాయవాది గంజి గణేష్. ఆయిత ప్రసాద్, వలస సుదీర్, డేవిడ్ రాజ్ కుమార్, జాన్ మొహమ్మద్, మైనం జయపాల్, బైరపాక ఆనంద్, మోహన్ నాయక్, కనకం రమేష్, నోముల నరేదర్, లవుడ్యా సిద్ధూ నాయక్, బిజెపి లీగల్ సెల్ మాజీ అధ్యక్షుడు జగదీశ్వర్, ఇందిరా వైశాలి, శశి రేఖా, జంగా స్వప్నతో పాటు సుమారు 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఎన్నికల మ్యానిఫెస్టో లో ఇచ్చిన గ్యారంటిలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో మెజారిటి సాధిస్తోందని




పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య విజయమే లక్ష్యం గా వారిని భారీ మెజారిటీతో గెలిపించాలని, డివిజన్ నుండి అత్యధిక మెజారిటీ తీసుకురావాలని ఈ సందర్భంగా తెలియ జేశారు. , రానున్న కొద్ది రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగు అవుతుందని అన్నారు. కడియం కావ్య మాట్లాడుతూ అద్వోకాతెస్ అందరు సమాజంలో ప్రభావితం చేసే వ్యక్తులు ఈ రోజు దేశంలో జరుగుతున్నా నియంతృత్వ ధోరణులు ఖండించాల్సిందిగా సెచులర్ భావాలు ఉన్న అద్వోకాతెస్ ఈ రోజు ముందుకు రావడం చాల సంతోష మని ఇది మంచి పరిణామమని నా విజయనికి కృషి చేస్తున్నందుకు ధన్యవాదా లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ విభాగం ఉమ్మడి ఫౌండర్ నీల శ్రీధర్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ కారులను దాని నుండి ఉద్భవించిన మాలాంటి నాయకులను పట్టించుకోకుం డా ఒకే కమ్యూనిటీకి సంభందించిన వారికి బాధ్యతలు ఇచ్చి వారు ఆర్థిక అభివృద్ధికి దోహద పది మాలాంటి వాళ్ళను నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అన్ని రకములుగా మేము నష్ట పోయాము విసుగు చెంది వల్ల ధోరణి మారనందున సోనియా గాంధీకి కృతజ్ఞత తెలుపుకోవడానికి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. అద్వకేట్స్ కు సంభందించి మ్యనిఫేస్తో చాల ప్రభావితం చేసింది మరియు ఈ ప్రభుత్వం వంద రోజుల పలలన ఒక పండగ లాగా ప్రజలు జరుపుకోవాలని అందరు సంతోషంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ నాయకులూ తొగరు జగన్మోహన్ రెడ్డి, హన్మకొండ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు తోట వెంకట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ లీగల్ సెల్ చైర్మన్ %ఒ% కార్యదర్శి రావుల శ్రీనివాస్ రెడ్డి, పోతరాజు రవి, సీనియర్ నాయకులు సిటీ కాంగ్రెస్ లీగల్ సలహాదారుడు నల్ల మాహాత్మ, బార్ అసోషియేషన్ కార్యదర్శులు ముద్దస్సిర్, లాడే రమేష్ పోషిని రవీందర్, మునిగాల రవీందర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జైల్లో కేజ్రీవాల్‌ను చంపేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నించింది

**బెంగళూరు, జై భీమ్ న్యూస్ :**

భారత్' కూటమి ఏర్పడినప్పటి నుంచి అధికారాన్ని కోల్పోయే ప్రమాదంలో ఉన్న ప్రధాని నరేంద్రమోదీ విపక్ష నేతలను ఇరుకున పెట్టే ప్రయత్నం చేశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై తప్పుడు కేసులతో అరెస్ట్ చేయడమే కాకుండా ఆయన్ను జైల్లోనే అంతం చేయాలని పథకం పన్నారు. డయాబెటీస్ ఉన్న డాక్టర్ కేజ్రీవాల్ తనకు రోజూ కావాల్సిన ఇన్సులిన్ ఇవ్వాలంటూ వందలాది గొడవలు చేసి చంపేందుకు కుట్ర పన్నారు. ముఖ్యమంత్రి చంద్రు తీవ్ర ఆరోపణ చేశారు. నగరంలోని హెచ్ఎస్ఆర్ ప్రాంతంలోని వాజ్‌పేయి స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీ ఆధ్వర్యంలో బెంగళూరు దక్షిణ లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థి సౌమ్యారెడ్డి ఎన్నికల ప్రచార సభలో

ఆమ్‌ఆద్మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు



ముఖ్యమంత్రి చంద్రు మాట్లాడారు. అరవింద్ కేజ్రీవాల్ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని మంగళవారం భారతదేశం పేర్కొంది. మందులు వేసేందుకు అనుమతించడం లేదు. మనం దేశంలో జీవిస్తున్నామా? మనం హిట్లర్ మరియు ముస్సోలినీ దేశంలో నివసిస్తున్నామా? మోదీ స్వతంత్ర సంస్థలన్నీ తనకు అనుకూలంగా మార్చుకున్నారు. భారతదేశం నేడు ప్రమాదంలో ఉంది. ఈసారి దేశ రక్షణ కోసం ప్రతి ఓటరు ఓటు వేయాలి. ప్రజాస్వామ్య, రాజ్యాంగ ప్రాతిపదికన ధైర్యంగా ఎన్నికలను ఎదుర్కొనేందుకు భయపడుతున్న నరేంద్ర మోదీ అనేక దొంగ మార్గాలను అనుసరిస్తున్నారు.

ప్రతిపక్ష నేతలను ఈడీ, పన్ను శాఖలు కట్టడి చేస్తున్నాయి. మోదీ-షాల ఆట ఎంతో కాలం సాగదని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ, బెంగళూరు దక్షిణ నియోజకవర్గం అభ్యర్థి సౌమ్యారెడ్డి పాల్గొన్నారు.

# పైసల కోసమే మెగా కుటుంబం పార్టీ పెట్టింది..

**అమరావతి, జై భీమ్ న్యూస్ :**

వైఎస్ జగన్ పార్టీని ప్రజల కోసం స్థాపించారని.. పైసల కోసమే మెగా కుటుంబం పార్టీ పెట్టిందని ఏపీ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోసాని కృష్ణ మురళీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పోసాని సోమవారం మీడియా సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన జనసేన అధినేత పవన్ కల్యాణ్, మెగాస్టార్ చిరంజీవిపై ఆయన విమర్శలు గుప్పించారు. పవన్ కల్యాణ్ సభలకు వచ్చే జనం ఎవరూ ఓట్లు వేయరని.. సీఎం జగన్‌ను తిట్టడం తప్పా ప్రజలకు ఏమైనా చేస్తామని చెబుతున్నారా ? అంటూ ప్రశ్నించారు. జగన్ ఎప్పు డూ ప్రజల్లోకి వెళ్లినా మర్యాదగా మాట్లాడాతరని.. ఈ విషయాన్ని గమనించాలన్నారు. జగన్ జన నాయకుడు, ప్రజల వ్యక్తి అన్నారు.



ఆయన వన్ మ్యాన్ ఆర్మీ అనీ.. అకింతభావానికి పర్యాయపదమ న్నారు. చిరంజీవి, పవన్ ఈ విషయాన్ని గమనించాలన్నారు. గతంలో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ పెడితే కాపులు సంతోషించా రని..

కొందరు కాపు నాయకులు ఆస్తులను కాదనుకొని పార్టీ కోసం కృషి చేశారన్నారు. 18 మంది ఎమ్మెల్యేలను గెలిపిస్తే ఆ పార్టీ బుడగలా పేలిపోయిందన్నారు. చిరంజీవి తన పార్టీని కాంగ్రెస్‌కు అమ్ముకున్నారన్నారు. చిరంజీవి కొట్టిన ఆ దెబ్బకు

కాపులంతా ఆస్తులు పోగొట్టుకుని రోడ్డునపడ్డారని.. చిరంజీవి మాత్రం రాజ్యసభ సీటు, కేంద్రమంత్రి పదవి తీసుకున్నారన్నారు. పవన్ కల్యాణ్ ఓ మెంటల్ కేసని.. లోకేశ్ తన అవినీతితో రాష్ట్రాన్ని కబళించాడని విమర్శించారు. చంద్రబాబు ఉగ్రరూపం ప్రదర్శించగానే వెళ్లి ఆయన కాళ్లపై పడ్డారని విమర్శించారు. ఇప్పుడు చంద్రబాబును సీఎం చేసేందుకు పవన్ సిద్ధమయ్యారని.. తద్వారా కాపుల్లో ఎవరూ ముఖ్యమంత్రిగా పనికిరారని పవన్ తేల్చేశారన్నారు. తాను కూడా సీఎంగా పనికిరానని పవన్ చెప్పుకుంటున్నారని.. గంపగుత్తగా కాపులందరి ఓట్లు చంద్రబాబుకు వేయించాలనేదే పవన్ ప్రణాళిక అంటూ పోసాని విమర్శించారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల తరఫున ఆమ్ ఆద్మీ పార్టీ భారీ ప్రచారం







**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా. ముఖ్యమంత్రి చంద్రు మంగళవారం రోజు నాగమంగళ తాలూకాలోని బెల్లూరు పట్టణంలో ప్రముఖ కన్నడ సినీ నటుడు దర్శన్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రు కాంగ్రెస్ అభ్యర్థి స్టార్ చంద్రునికి అనుకూలంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి చెలువరాయస్వామి పాల్గొన్నారు.

**రామ్‌నగర్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ భారీ ప్రచారం**

బెంగళూరు రూరల్ లోక్‌సభ నియోజకవర్గం రామ్‌నగర్ పట్టణంలో కాంగ్రెస్ అభ్యర్థి డీకే సురేష్ కోసం వందలాది మంది ఆమ్ అద్మీ పార్టీ కార్యకర్తలు మంగళవారం రోజు భారీ ప్రచారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు ఎస్. బైరేగౌడ్ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు, వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహించద్దు



**జిల్లా జై భీమ్ ప్రతినిధి, జఫర్గడ్ :**

జఫర్గడ్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కమిషనర్ వైద్య విధాన పరిషత్ డాక్టర్ అజయ్ కుమార్ ఆకస్మిక తనిఖీ నిర్వహించినారు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని బయోమెట్రిక్ ను అందుబాటులోకి తేవాలని స్పెషలిస్ట్ సేవలను మెరుగుపరచాలని డ్రింకింగ్ వాటర్,ఎలక్ట్రిసిటీ వర్క్స్ ప్లంబింగ్ శానిటేషన్ వర్క్స్ పట్ల డైట్ విషయం విషయంలో ఎక్కడ కూడా అలసత్వం వహించరాదని మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించినారు, డాక్టర్ సుగుణాకర్ రాజు డి సీ హెచ్ ఎస్, ఆస్పత్రి సూపరిడెంట్ లు డాక్టర్ సంధ్య డాక్టర్ చంద్రమౌళి డాక్టర్ లింగమూర్తి డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ శంకర్ డాక్టర్ రజిని డాక్టర్ ప్రదీప్ కుమార్ డాక్టర్ సంగీత డాక్టర్ శోభ యూనిస్ డాక్టర్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# సభ ప్రాంగణాన్ని పరిశీలన



**వరంగల్ క్రైమ్, జై భీమ్ న్యూస్ :**

మడికొండ ఈనాడు ఆఫీస్ ఎదురుగా నిర్వహించనున్న వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడంతో పాటు ఈ సభకు ముఖ్యమంత్రి హాజరువుతుండంతో ఈ సభ పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అధికారులతో పోలీస్ అధికారులతో పరిశీలిం చారు. సభ నిర్వహించబడే ప్రాంగణంలో బారికేడ్ల ఏర్పాటు, హెలిప్యాడ్,పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ మళ్ళింపు, ముఖ్య మంత్రికి కల్పించాల్సిన భద్రత ఏర్పాట్లతో పాటు సభకు ప్రజలు చేరుకునే మార్గాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో క్షేత్ర స్థాయిలో సమీక్షా చేయడంతో పాటు అధికారులు బందోబస్తూ ఏర్పాట్లపై పలుసూచనలు చేశారు.

# వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు

**అమరావతి, జై భీమ్ న్యూస్ :**

ఏపీ సీఎం వైఎస్ జగన్‌పై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం వైఎస్ జగన్ హత్యారాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. అటువంటి వారు అధికారంలో ఉంటే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ప్రమాదం లో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సొంత బాబా యిని హత్య చేసిన వారిని తన పక్కన బెట్టుకుని, పిలిచి మరీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు టికెట్లు ఇస్తున్నారని ప్రకా శం జిల్లా సంతనూతలపాడులో సోమవారం జరిగిన ఎన్ని కల ప్రచార సభలో మాట్లాడుతూ చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా మాఫియామయమే అయ్యిందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, అప్పుడే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని స్పష్టం చేశారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాం లో నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగిపోయాయని వైఎస్ షర్మిల ఆరోపించారు.

# పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించాలి

**హనుమకొండ జిల్లా, జై భీమ్ న్యూస్ :**

హనుమకొండ జిల్లా పరిధిలోని ఓటర్లకు ఓటరు సమాచార స్లిప్పుల(వీఐఎస్) పంపిణీని ఈ నెల 25 నుండి మే 8వ తేదీ వరకు పూర్తి చేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి పొందిన హనుమకొండ రెవెన్యూ జిల్లా పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల పోలింగ్ కేంద్రాలలో జరిగిన మార్పుల వివరాల జాబితాను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వాటి ప్రతులను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఓటరు సమాచార స్లిప్పు ప్రతి ఓటరుకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు సమాచార స్లిప్పులను ఓటర్లకు బీఎల్వోల ద్వారా అందేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఓటరు సమాచార స్లిప్పులను అందించే ప్రక్రియ పై ఆర్డీవోలు స్థానిక తహసీల్దార్ల ద్వారా శిక్షణ అందించాలన్నారు. అదేవిధంగా మారిన పోలింగ్ కేంద్రాల వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులు సంబంధిత పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లకు తెలియజేయాలని కోరారు. పోస్టల్ బ్యాలెట్ కోసం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ పశ్చిమ, పరకాల ఆర్డీవో కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ కోసం ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించాలన్నారు. వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాల పరిధిలోని అన్నీ పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, నారాయణ, పౌర సరఫరాల శాఖ విజిలెన్స్ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఉమారాణి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు, నాయబ్ తహసిల్దార్ రామకృష్ణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ.వి. శ్రీనివాస్ రావు, రావు అమరేందర్ రెడ్డి, శ్యాంసుందర్, మణి, ఎండి నేహాల్, రజినీకాంత్, కుమారస్వామి, పాల్గొన్నారు.




## సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శిగా స్రవంతి రెడ్డి నియామకం



**సంగారెడ్డి జిల్లా, జై భీమ్ న్యూస్ :**

బొల్లారం మున్సిపల్ మాజీ మోర్చా అధ్యక్షురాలు డి. స్రవంతి రెడ్డిని సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకురాలు, హైదరాబాద్ మహిళా మోర్చా పార్లమెంట్ కన్వీనర్, మెదక్ మహిళా మోర్చా ఇంచార్జి దశరథ లక్ష్మి, సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మాధురి ఆనంద్ జిల్లా మహిళా మోర్చా కార్యదర్శిగా డి.స్రవంతి రెడ్డిని ఎన్నుకున్నట్టు నియామక పత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా నియామక పత్రాన్ని అందుకున్న తరువాత డి. స్రవంతి రెడ్డి మాట్లాడుతూ పార్టీ నాపై నమ్మకముంచి పార్టీ భాధ్యతలు అప్పగించినందుకు జిల్లా ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. తన పదవికి శక్తివంచన లేకుండా పనిచేసి పార్టీ అభివృద్ధి కోసం పాటుపడుతనని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి టీ. మేఘన రెడ్డి తదితరులు ఉన్నారు.

## వికలాంగులకు దుస్తులు పంపిణీ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జై భీమ్ న్యూస్ :**

అశ్వాపురం మండల కేంద్రంలోని ఆధి పరాశక్తి ఆలయ కమిటి ఆధ్వర్యంలో మండలంలోని 500 మంది వృద్ధులు వికలాంగులకు దుస్తులు పంపిణీ చేశారు. కాగా ఈ కార్యక్రమానికి అశ్వాపురం మండల ఎంపీపీ ముత్తినేని సుజాత, ముఖ్యఅతిథిగా పాల్గొని వారి చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి షరీఫ్, మండల కాంగ్రెస్ నాయకులు యక్కటి పున్నారెడ్డి, వలబోజు మురళీకృష్ణ,మహిళా నాయకులు మోర్వినేని చంద్రకళ, ఆలయ కమిటి నిర్వాహకులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం చేస్తుంది

**హన్మకొండ, జై భీమ్ న్యూస్ :**

హన్మకొండలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గారు, సీపీఐ రాష్ట్ర నాయకులు తక్కళ్లపెల్లి శ్రీనివాస రావు తో కలిసి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేపు 24వ తేదీన మధ్యాహ్నం 3:00 గంటలకు మడికొండ ఈనాడు ఆఫీస్ ఎదురుగా లక్ష మందితో భారీ భహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ఈ భారీ భహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి జిల్లా మంత్రులు కొండా సురేఖ, సీతక్క, ఎన్నికల పరిశీలకులు మంత్రి శ్రీధర్ బాబు, పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ రేవూరి ప్రకాష్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్లు హాజరువనున్నట్లు వెల్లడించారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య కి మద్దత్తుగా సుమారు లక్ష మంది పాల్గొననున్నట్లు తెలిపారు. సభకు తరలి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమిష్టి కృషి, ప్రజల ఆశీర్వాదంతో మే 13న జరిగే లోక్ సభ ఎన్నికలలో 2లక్షలపైచిలుకు ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ఘన విజయం సాధించబోతున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాదంలో ఉందని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. మోదీ ప్రభుత్వం అన్నీ వ్యవస్థల్ని గుప్పిట్లో పెట్టుకుందని ఆరోపించారు. బీజేపీ పార్టీ వామపక్ష భావజాలన్ని, అంబేద్కర్ వాదాన్ని అణచివేస్తోందని అన్నారు. అందుకే దేశ వ్యాప్తంగా అందరూ కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి సిద్ధమయ్యారని తెలిపారు. సోషల్ మీడియా వేదికగా బీజేపీ విషప్రచారాన్ని చేస్తోందని ఈ దుర్మార్గాన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్, జనగామ జిల్లా కార్యదర్శి రాజిరెడ్డి సీపీఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## బహిరంగ సభను దిగ్విజయం చేద్దాం

**హన్మకొండ జిల్లా, జై భీమ్ న్యూస్ :**



ఏప్రిల్ 24న హనుమకొండ జిల్లా మడికొండలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని యువతరం పార్టీ శ్రేణులకు వరంగల్ పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోట పవన్ పిలుపునిచ్చారు. కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కాంగ్రెస్ పార్టీ విధానాన్ని, నినాదాన్ని బలపరచాలని విజ్ఞప్తి చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో కడియం కావ్య చేతి గుర్తుపై ఓటు వేసి వరంగల్ పరిధిని సోనియమ్మకు కానుకగా ఇవ్వాలని కోరారు. స్వేచ్ఛ, సమానత్వం, లౌకికవాదం అనే పునాదులపై నిర్మితమైన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో అందరూ కలిసికట్టుగా పనిచేసి విజ యం సాధించాలని ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్న సభతో ప్రత్యర్థి పార్టీల్లో వణుకు పుట్టడం ఖాయం అన్నారు.

## కుటుంబానికి ఆర్థిక సహాయం


**రాయపర్తి, జై భీమ్ న్యూస్ :**

రాయపర్తి మండలంలోని మైలారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన గబ్బెట వెంకటయ్య కుటుంబానికి మంగళవారం ఎస్ ఆర్ ఆర్ గ్రూప్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి 50 కేజీల బియ్యం,5000 రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు ఐ రెడ్డి ఎల్లారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బేట బాబు, గ్రామ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు చిర్ర రవి, గాడి పెల్లి సారయ్య,యాకూబ్ రెడ్డి,అమ్మిరెడ్డి, చిర్ర వేణు,కోల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం

**కొత్తగూడెం జిల్లా, జై భీమ్ న్యూస్ :**

పినపాక నియోజకవర్గ కేంద్రమైన మణుగూరు కిన్నెర కల్యాణ మండపంలో పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి పార్లమెంట్ ఎన్నికల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ,డిసిసి అధ్యక్షులు అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొద్దెం వీరయ్య , భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ఉమ్మడి ఖమ్మం జిల్లాడిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహబూబాబాద్ గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగరవేస్తమని అన్నారు. కుల మతాల పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్న బిజెపి పార్టీకి బుద్ధి చెప్పే సమయం వచ్చిందన్నారు. భారత దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, దేశంలోని ప్రతి పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే రాహూల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ కి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు..మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టాక మొట్టమొదటిసారి పినపాక నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా తుమ్మల కి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిదులు, టిపిసిసి మెంబర్లు జిల్లా, నియోజకవర్గ నాయకులు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు, మహిళా నాయకులు కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.



## ఘనంగా శకటోత్సవం



**గన్నేరువరం, జై భీమ్ న్యూస్ :**

మండలం కేంద్రంలో, మంగళవారం సాయంత్రం ఘనంగా శకటోత్సవం వైభవంగా జరిగింది,గ్రామ ప్రజలు ఎడ్లబండ్లు ట్రాక్టర్లు ఆటోలు,డప్పులతో ర్యాలీగా వెళుతూ ఊరు చివరన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు బుధవారం తెల్లవారుజామున రథోత్సవం ఉంటుందని ఆలయ అర్చకులు పరాంశం యాదగిరి స్వామి పరాంశం వెంకటనారాయణ ప్రదీప్ తెలిపారు, ఇతర గ్రామాల ప్రజలు,భక్తి శ్రద్ధలతో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనం చేసుకుని ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో అందరూ బాగుండాలని తాజా మాజీ సర్పంచ్ పుల్లెల లక్ష్మీ లక్ష్మణ్ మొక్కులు చెల్లించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ న్యాత స్వప్న సుధాకర్, గ్రామపంచాయతీ కారోబార్ మాధవరావు యువ నాయకుడు పుల్లెల సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై తాంద్ర నరేష్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# బైక్ ర్యాలీ విజయవంతం చేయాలి

**కోహెడ, జై భీమ్ న్యూస్ :**

ఏప్రిల్ 25న బండి సంజయ్ కుమార్ నామినేషన్ సందర్భంగా ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని హుస్నాబాద్ నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మ శ్రీరాం చక్రవర్తి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బిజెపి కోహెడ మండల పార్టీ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశం బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బొమ్మ శ్రీరాంచక్రవర్తి, అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ గుజ్జ శ్రీనివాస రావు కోహెడ మండలంలోని 50 పోలింగ్ బూత్ అధ్యక్షులకు, కోఆర్డినెటర్స్‌కు, బిఎల్ ఏ2 లకు, శక్తికేంద్రాల ఎంపిటిసి పరిధిల ఇంఛార్జీలతో విడివిడిగా మాట్లాడుతూ కనీ వినీ ఎరుగని రీతిలో ఏప్రిల్ 25న కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కాలేజీ నుండి కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీతో కరీంనగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా జాతీయ ప్రధానకార్యదర్శి బండి సంజయ్ కుమార్ నామినేషన్ దాఖలు చేస్తున్న ర్యాలీని పెద్దఎత్తున బైక్‌లపై ఉదయం 8.గంటల వరకు కరీంనగర్ తరలి వచ్చి బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం వేంకటేశంతో పాటుగా ప్రధానకార్యదర్శులు పిల్లి నర్సయ్య, జాలిగం రమేష్, వివిధ బాధ్యతల్లో ఉన్న పార్టీ శ్రేణులు మ్యాకాల రజినీకాంత్ రెడ్డి, గుగ్గిళ్ల శ్రీనివాస్, గాజుల వేంకటేశ్వర్లు, కక్కర్ల దామోదర్,రామంచ రాంచంద్రరెడ్డి, దావా శేఖర్, దాసరి వెంకటేష్, కందుకూరి రాములు, వేముల రమేష్, సామల గిరిధర్, కెడికే కిష్టారెడ్డి, ఎడమల రాజు చేను తిరుపతి ఖమ్మం సతీష్ పెరుగు సంజీవరెడ్డి పుల్లూరి నవీన్ చారి ఇట్టిరెడ్డి అమర్ రెడ్డి పెండ్యాల సంపత్ రెడ్డి, గొర్ల వెంకటస్వామి కొండేటి నగేష్ బోయిని యాదయ్య నాగవెల్లి వెంకటేష్ డ్యాగల శేఖర్ బొమ్మడవేని రాజు గొంటి తిరుపతి సింగిరాల కుమార్ బత్తిని రమేష్, అలెటి కిష్టారెడ్డి పొన్నాల సాగర్ అందవేని రాములు, పిడిశెట్టి తిరుపతి మారుపాక రాజు మామిడి కుమార్ బుర్ర రమేష్ ఖమ్మం శ్రీనివాస్ కోనేటి సతీష్ దానవేని రాజు తుపాకుల శివాజీ, గువ్వాడి రవీందర్ మంద మదుకర్, మారేళ్ల కరుణా కర్, రంగు అశోక్, గుంటి బాలయ్య, జాగిరి పర్శరాములు, బొమ్మగాని రంజిత్, 27 గ్రామాల బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## బిజెపిలో చేరిక

**గన్నేరువరం, జై భీమ్ న్యూస్ :**

గన్నేరువరం మండల కేంద్రంలో మఠంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పరిపాలన, కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలో చేరిన మండల కేంద్రానికి మఠానికి సంబంధించిన పలువురు యువకులు గ్రామ పెద్దలు. మండల అధ్యక్షులు నగునూరి శంకర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మానకొండూర్ నియోజకవర్గం కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి భారతీయ జనతా పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు అలాగే వారు మాట్లాడుతూ పార్టీలో చేరుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు ఉపాధ్యక్షులు మునిగంటి సత్తయ్య. సోషల్ మీడియా కన్వీనర్ గుడెల్లి మల్లేశం పాల్గొన్నారు,

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# రిలయన్స్ లాభాల్లో 2 శాతం తగ్గుదల

**న్యూఢిల్లీ, జై భీమ్ న్యూస్:**

ముకేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండిస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) లాభాలు తగ్గాయి. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24)లోని మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 18,951 కోట్ల నికర లాభాలు నమోదు చేసింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.19,299 కోట్ల నికర లాభాలు సాధించింది. దీంతో పోల్చితే గడిచిన క్యూ4 లాభాల్లో 1.8 శాతం తగ్గుదల చోటు చేసుకుంది. కాగా.. కంపెనీ రెవెన్యూ 11.3 శాతం పెరిగి రూ.2,40,715 కోట్లకు చేరింది. కంపెనీ మొత్తం వ్యయాలు 11.45 శాతం పెరిగి రూ.2,17,529 కోట్లుగా నమోదయ్యాయి. ఆర్ఐఎల్ 2023-24కు గాను రెండో సారి డివిడెండ్‌ను ప్రకటించింది. ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.10 డివిడెండ్ చెల్లింపునకు ఆ కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. ఇంతక్రితం రూ.9 డివిడెండ్‌ను చెల్లించింది. ఆర్థిక సంవత్సరం 2023-24లో మొత్తంగా 2.6 శాతం వృద్ధితో రూ.9,14,472 కోట్ల రెవెన్యూ ప్రకటించింది. ఇంతక్రితం ఏడాదిలో రూ.8.91 లక్షల కోట్ల రెవెన్యూ నమోదు చేసింది. ఇదే




సమయంలో రూ.8.09 కోట్లుగా ఉన్న వ్యయాలు.. గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.9.14 లక్షల కోట్లకు పెరిగాయి. 2023-24లో రూ.79,020 కోట్ల నికర లాభాలు నమోదయ్యాయి. ఇంతక్రితం ఏడాది రూ.73,670 కోట్ల లాభాలు ఆర్జించింది. 2023-24 మార్చితో ముగిసిన త్రైమాసికంలో రిలయన్స్ జియో 13.2 శాతం పెరిగి రూ.5,337 కోట్లకు చేరాయి. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లో రూ.4,716 కోట్ల లాభాలు నమోదు చేసింది. గడిచిన క్యూ4లో కంపెనీ రెవెన్యూ 11 శాతం పెరిగి రూ.25,394 కోట్లుగా చోటు చేసుకుంది. 2023-24లో జియో స్థూల రెవెన్యూ 10.4శాతం పెరిగి రూ.1 లక్ష కోట్లను చేరగా.. నికర లాభాలు 11.48 శాతం పెరిగి రూ.20,607 కోట్లుగా నమోదయ్యాయి.

# గతేదాది అత్యధికంగా అమ్ముడు పోయిన కారు

**జై భీమ్ న్యూస్ డెస్క్:**

భారతీయ ఆటోమొబైల్ రంగంలో హ్యాష్‌బ్యాక్ కార్లకు ఉన్న డిమాండ్ ఎలాంటిదో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మారుతి స్విఫ్ట్, వ్యాగనార్, బలెనో, టాటా ఆల్ట్రోజ్, హ్యుందాయ్ ఐ20, టయోటా గ్లాంజా వంటి కార్లు హ్యాష్‌బ్యాక్ సెగ్మెంట్‌లో అత్యంత ప్రాచుర్యం పొందాయి. హ్యాష్‌బ్యాక్ కార్ల నిర్వహణ తక్కువగా ఉండడం, ధర కూడా అందుబాటులో ఉండడమే ఈ కార్లకు ఉన్న డిమాండ్‌కు కారణంగా చెప్పొచ్చు. 2023-34 ఏడాదికి గాను ప్రీమియం సెగ్మెంట్ హ్యాష్ బ్యాక్ కార్లు ఎక్కువగా అమ్ముడుపోయాయి. గత ఆర్థిక సంవత్సరంలో ప్రీమియం సెగ్మెంట్ హ్యాచ్‌బ్యాక్ కార్ల విక్రయాల్లో మారుతి సుజుకి బలెనో మరోసారి అగ్రస్థానాన్ని సాధించింది. మొత్తం 1,95,660 యూనిట్ల విక్రయాలతో బలెనో మొదటి స్థానంలో నిలిచింది. ఇక రెండో స్థానంలో టాటా ఆల్ట్రోజ్ నిలిచింది. గత ఆర్థిక సంవత్సరం ఈ కారు 70,162 యూనిట్ల విక్రయాలు జరిగాయి. ఇక 69,988 యూనిట్ల విక్రయాలతో హ్యుండాయ్ ఐ20 మూడో స్థానంలో నిలిచింది. 52,262 యూనిట్ల విక్రయాలతో టయోటా గ్లెంజా నాలుగో స్థానంలో నిలిచింది. ఇక బలెనో కారు ఫీచర్ల విషయానికొస్తే ఇది 5 సీటర్ హ్యాష్ బ్యాక్ కారు. 1.2-లీటర్ దుల్జెట్ పెట్రోల్ ఇంజన్‌తో ఈ కారు వస్తుంది. ఇది గరిష్టంగా 90ఎప్ట్రజూ పవర్‌ను, 113%చీఎ% గరిష్ట టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. కారు ఇంజన్ 5-స్పీడ్ మాన్యువల్, 5-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ గేర్‌బాక్స్‌తో అందించారు. ఇక మారుతి సుజుకి బలెలోను సీఎన్‌జీ పవర్ ట్రెయిన్ ఆప్షన్‌లో కూడా తీసుకొచ్చారు. ఇక ఈ కారు ఇంటీరియర్ విషయానికొస్తే ఇందులో 9 ఇంచెస్‌తో టచ్ స్క్రీన్‌తో కూడిన ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్‌ను అందించారు.



# స్వల్పంగా తగ్గిన బంగారం ధర..

**జై భీమ్ న్యూస్ డెస్క్:**

బంగారం పేరు వింటనేనే దడ పుట్టే పరిస్థితి వచ్చింది. ఆల్‌టైమ్ రికార్డ్‌తో గోల్డ్ ధరలు పరగులు పెడుతున్నాయి. కేవలం రెండు నెలల్లోనే సుమారు రూ. 15 వేల వరకు బంగారం ధర పెరగడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది.అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న పరిస్థితులు, యుద్ధ వాతావరణ నేపథ్యంలో గోల్డ్ ధరలు జెట్ స్పీడ్‌తో దూసుకుపోతున్నాయి. ఇక ఈ ఏడాది చివర నాటికి తులం బంగారం ధర కచ్చితంగా రూ. 80 వేల వరకు చేరుకోవడం స్పష్టంగా కనిపిస్తోంది. ఇదిలా ఉంటే వరుసగా ప్రతీ రోజూ పెరుగుతూ వచ్చిన బంగారం ధరలకు గత రెండు రోజులుగా బ్రేక్‌లు పడుతున్నాయి. సోమవారం స్వల్పంగా తగ్గి బంగారం ధర మంగళవారం మరోసారి తగ్గుముఖం పట్టింది. దేశవ్యాప్తంగా పలు ప్రధాన నగరల్లో బంగారం ధరలో కాస్త తగ్గుదల కనిపించింది. మరి ఈ రోజు దేశంలోని పలు ప్రధాన నగరాల్లో బంగారం, వెండి



ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు చూద్దాం.. దేశ రాజధాని న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 67,690కాగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 73,830గా ఉంది. ఇక ముంబయిలో 22 క్యారెట్ల ధర రూ. 67,540, 24 క్యారెట్ల ధర రూ. 73,680 వద్ద కొనసాగుతోంది. అలాగే చెన్నైలో 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 68,440, 24 క్యారెట్ల ధర రూ. 74,660 వద్ద కొనసాగుతోంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ. 67,540 కాగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 73,689 వద్ద కొనసాగుతోంది. ఇక తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే హైదరాబాద్‌లో ఈరోజు 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 67,540కాగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 73,689 వద్ద కొనసాగుతోంది. ఇక విజయవాడతోపాటు విశాఖపట్నంలోనూ ఇదే ధరలు కొనసాగుతున్నాయి. ఇదిలా ఉంటే వెండి ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి. దేశంలోని పలు ప్రధాన నగరాల్లో ఈరోజు కిలో వెండిపై రూ. 100 వరకు తగ్గింది. దీంతో ఢిల్లీతో పాటు ముంబయి, కోల్‌కతా, పుణె వంటి నగరాల్లో కిలో వెండి ధర రూ. 85,400గా ఉంది. అలాగే చెన్నై, కేరళ, హైదరాబాద్, విజయావడ, విశాఖపట్నంలో కిలో వెండి ధర అత్యధికంగా రూ. 88,900 వద్ద కొనసాగుతోంది.

# రాణించిన సూచీలు.. 22,300 ఎగువకు నిఫ్టీ

**జై భీమ్ న్యూస్ డెస్క్:**

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో మన సూచీలూ రాణించాయి. ముఖ్యంగా ప్రైవేటు బ్యాంకులు, ఇన్‌ఫ్రా స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. దీంతో సూచీలు వరుసగా రెండోరోజూ రాణించాయి. సెన్సెక్స్ 560 పాయింట్లు లాభపడగా.. నిఫ్టీ 22,300 పాయింట్ల ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 73,666.51 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం అదే ఒరవడిని కొనసాగించింది. ఇంట్రాడేలో 73,227.32 - 73,767.80 మధ్య కదలాడిన సూచీ.. 560.29 పాయింట్లు లాభపడి 73,648.62 వద్ద ముగిసింది. నిఫ్టీ 189.40 పాయింట్లు లాభపడి 22,336.40 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.36గా ఉంది. సెన్సెక్స్‌లో ఎల్‌అండ్‌టీ, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్, విప్రో షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఎన్టీపీసీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంక్, టాటా స్టీల్ ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ రకం బ్యారెల్ చమురు ధర 86.74 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. రూ.18వేల కోట్ల నిధుల సమీకరణలో భాగంగా ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్‌కు వచ్చిన వొడాఫోన్ చివరిరోజు 6.92 రెట్లు (సాయంత్రం 3.50 గంటల సమయానికి) సబ్‌స్క్రైబ్ అయ్యింది. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్



బయ్యర్ల నుంచి 19.20 రెట్లు, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు 4.52 రెట్లు స్పందన లభించింది. రిటైల్ పోర్షన్ మాత్రం 0.92 శాతమే సబ్‌స్క్రైబ్ అయ్యింది.

# ఏఐకి డేటా కంటే విలువైనది ఇదే.. మార్క్ జుకర్‌బర్గ్ అంచనా!

**జై భీమ్ న్యూస్ డెస్క్:**



ప్రముఖ టెక్ సంస్థ మెటా ఇటీవల లామా-3 ఏఐ మోడల్స్‌ను విడుదల చేసింది. వాటిని వాట్సప్, మెసెంజర్, ఇన్‌స్టాగ్రామ్‌కు అనుసంధానం చేసింది. ఈసందర్భంగా భవిష్యత్తులో కృత్రిమ మేధ పనితీరును నిర్దేశించబోయే అంశమేంటో సంస్థ సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ వెల్లడించారు. అది డేటా మాత్రం కాదని స్పష్టంచేశారు. ''ఏఐ మోడల్‌లో డేటా కంటే ఫీడ్‌బ్యాక్ లూప్‌లు చాలా విలువైనవిగా మారతాయని నా నమ్మకం'' అని జుకర్‌బర్గ్ వెల్లడించారు. ఏఐ మోడల్స్‌ను ట్రైన్ చేయడం, మెరుగుపర్చడం కోసం ఫీడ్‌బ్యాక్ లూప్‌లను ఉపయోగిస్తారు. ఇవి గత ఔట్‌పుట్‌ల ఆధారంగా పని చేస్తాయి. తప్పులు జరుగుతున్న సమయంలో ఏఐ మోడల్స్‌కు వాటిని గుర్తు చేసి, అవగాహన కల్పించే అల్గారిథమ్‌లనే లూప్స్‌గా వ్యవహరిస్తారు. పనితీరును మెరుగు పర్చుకోవడానికి కావాల్సిన డేటాను కూడా అవి అందిస్తాయి. ఏఐ మోడల్స్‌ను ఉపయోగించడం, వాటిలోని లోపాలను గుర్తించడం, ఫీడ్‌బ్యాక్ రూపంలో వాటిని అందించి మెరుగుపర్చడమనే ప్రక్రియ భవిష్యత్తులో చాలా విలువైనదిగా మారుతుందని జుకర్‌బర్గ్ వివరించారు. సింథటిక్ డేటా సైతం కీలకపాత్ర పోషిస్తుందని జుకర్‌బర్గ్ అన్నారు. వాస్తవ ప్రపంచంలో ఎదురయ్యే సమస్యల్ని గుర్తించి.. వాటిని పరిష్కరించేందుకు ఉన్న వివిధ పరిష్కార మార్గాలను అన్వేషిస్తారు. వాటిలో ఏది సత్ఫలితాలిస్తుందో కనిపెడతారు. దీనికి సంబంధించిన పూర్తి సమాచారాన్నే సింథటిక్ డేటాగా వ్యవహరిస్తున్నారు. వాస్తవ రూపంలో ఆ సమస్య తలెత్తడం, దాన్ని పరిష్కరించడం జరగకపోయినప్పటికీ.. వాటిని ఊహించుకుని ముందే ఆయా పరిష్కారాలతో ఏఐ మోడల్స్‌కు శిక్షణ ఇవ్వడానికి ఈ సింథటిక్ డేటా ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. చాలా కంపెనీలు ఇప్పుడు దీన్ని అభివృద్ధి చేసే పనిలో ఉన్నాయి.

# జొమాటోలో ప్లాట్‌ఫామ్ ఫీజు పెంపు..

**జై భీమ్ న్యూస్ డెస్క్:**

ప్రముఖ ఫుడ్‌డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమటో ప్లాట్‌ఫామ్ ఫీజును పెంచింది. ఇక నుంచి ప్రతి ఆర్డర్‌పై రూ.5 చొప్పున దీనిని వసూలు చేయనుంది. ఏప్రిల్ 20 నుంచే పెరిగిన ఫీజు అమల్లోకి వచ్చింది. దేశ రాజధాని ప్రాంతం, బెంగళూరు, ముంబయి, హైదరాబాద్, లఖ్‌నవూ వంటి ప్రధాన మార్కెట్లలో ఇప్పటికే యూజర్ల నుంచి దీనిని వసూలు చేస్తోంది. మరో ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గీ ఇప్పటికే ఒక్కో డెలివరీకి రూ.5 చొప్పున వసూలు చేస్తోంది. జొమాటో తొలిసారి 2023 ఆగస్టులో ప్లాట్‌ఫాం ఫీజును ప్రవేశపెట్టింది. తొలుత ఆర్డర్‌కు రూ.2 చొప్పున వసూలు చేసేది. అక్టోబర్‌లో దాన్ని రూ.3, జనవరిలో రూ.4కు పెంచింది. తాజాగా రూ.5కు చేర్చింది. సాధారణంగా ఫుడ్ డెలివరీ సంస్థలు ఆహారంతో పాటు డెలివరీ ఛార్జీని వసూలు చేస్తాయి. కంపెనీ ఆదాయాన్ని పెంచుకోవడానికి ప్లాట్‌ఫామ్ ఫీజును కొత్తగా ప్రవేశపెట్టాయి. జొమాటోకే చెందిన బ్లింకిట్ ఈ ఫీజును రూ.2 చొప్పున వసూలు చేస్తోంది. ప్లాట్‌ఫామ్ ఫీజు పెంపు నేపథ్యంలో జొమాటో షేరు 2.22 శాతం లాభంతో రూ.193.40 వద్ద ముగిసింది. ఇంటర్‌సిటీ లెజెండ్స్ పేరిట ఒక నగరంలో బాగా ప్రాచుర్యం పొందిన ఆహార పదార్థాలను ఇతర నగరాల్లోనూ సరఫరా చేసే సేవలను జొమాటో తాజాగా నిలిపివేసింది. ఊహించిన స్థాయిలో స్పందన లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ సేవల విషయంలో న్యాయపరమైన చిక్కులు తలెత్తడమూ మరో కారణమని సంబంధిత వర్గాలు తెలిపాయి. 2022 తొలుత వీటిని ప్రారంభించిన జొమాటో.. తక్కువ సమయంలోనే డెలివరీ చేసేందుకు వీలుగా తమ గోదాముల్లో వీటిని ముందుగానే అందుబాటులో ఉంచుతోంది.

# 233వ స్టోర్‌ను తెలంగాణలో ప్రారంభించిన వెస్ట్‌సైడ్

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ప్రముఖ భారతీయ కుటుంబం - టాటాలో భాగమైన వెస్ట్‌సైడ్, ఫ్యాషన్ ఔత్సాహికులకు ఆనందాన్ని తీసుకువచ్చే లక్ష్యంతో హైదరాబాద్ లో తమ సరికొత్త స్టోర్‌ను ప్రారంభించింది. వెస్ట్‌సైడ్ హైదరాబాద్, జి ఎస్ సెంటర్ పాయింట్, పంజాగుట్ట, హైదరాబాద్ 500082 వద్ద ఉన్న ఈ స్టోర్ 36,288 చ.అ.లలో విస్తరించి ఉంది. ప్రతి క్షణం స్టైల్‌ను సులభతరం చేసే ఉద్దేశ్యంతో, ఇది దుస్తులు, ఉపకరణాలు, సౌందర్య సాధనాలు, పాదరక్షలు, హోమ్ అంతటా వెస్ట్‌సైడ్ విభిన్న బ్రాండ్‌లను కలిగి ఉంటుంది ఇవన్నీ ఒకే ప్రదేశంలో సౌకర్యవంతంగా అందుబాటులో ఉంటాయి. ఈ కొత్త స్టోర్ అసాధారణమైన విలువతో వినియోగదారులకు సమకాలీన, ఆధునిక ఫ్యాషన్ ట్రెండ్‌లను సౌకర్యవంతమైన రీతిలో అందించాలనే బ్రాండ్ లక్ష్యం ప్రతిబింబిస్తుంది. సరికొత్త ఫ్యాషన్‌లను హైలైట్ చేసే ఖచ్చితమైన ఏర్పాటుతో, ఆహ్లాదకరమైన డిస్‌ప్లేలతో సౌకర్యవంతమైన షాపింగ్ అనుభవాన్ని అందించడానికి ఇది కట్టుబడి ఉంది. విలక్షణమైన శైలితో, బ్రాండ్ ఆవిష్కరణలను చేయటమే కాదు ప్రతి మూడు వారాలకు శుక్రవారం రోజున తమ కలెక్షన్ మారుస్తుంది. వెస్ట్‌స్టైల్‌క్లబ్ సభ్యత్వంతో మీ షాపింగ్ అనుభవాన్ని పెంచుకోండి, అత్యుత్తమ సేవ, పుట్టినరోజు విందులకు హామీ ఇస్తుంది.

# జైస్వాల్ సెంచరీ



**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
ముంబయిపై తొమ్మిది వికెట్ల తేడాతో రాజస్తాన్ గెలుపు సీజన్-17 ఐపిఎల్‌లో రాజస్తాన్ రాయల్స్ జట్టు వరుస విజయాలతో దూసుకెళ్తోంది. సవారు మాన్‌సింగ్ స్టేడియంలో సోమవారం ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్తాన్ 9వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ముంబయిను తిలక్ వర్మ ఆదుకోవడంతో నిర్ణీత 20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 179పరుగులు చేసింది. హైదరాబాద్ బ్యాటర్ తిలక్ వర్మ(65) అర్ధసెంచరీతో రాణించాడు. ఆ లక్ష్యాన్ని రాజస్తాన్ జట్టు ఓపెనర్ యశస్వి జైస్వాల్(104) అజేయ సెంచరీతో రాణించడంతో 18.4ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. టాస్ గెలిచిన బ్యాటింగ్‌కు దిగిన ముంబరును సందీప్ శర్మ (5/18) అద్భుత స్పెల్‌తో కట్టడి చేశాడు. తొలుత డేంజరస్ ఇషాన్ కిషన్(0), సూర్యకుమార్ యాదవ్(10)లను వెనక్కి పంపి ముంబయిని కష్టాల్లోకి నెట్టాడు. తిలక్ వర్మ(65), నేహల్ వధేరా(49) ఆదుకున్నారు. ఐదో వికెట్‌కు వీరు 99 పరుగులు జోడించారు. రాజస్తాన్ పేసర్ అనంతరం రాజస్తాన్ ఓపెనర్లు జైస్వాల్ సెంచరీకి తోడు బట్లర్(35), సంజు(38) బ్యాటింగ్‌లో రాణించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సందీప్ శర్మకు లభించింది.

# ఫైనల్లో సిట్సిపాస్‌పై గెలుపు



**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
బార్సిలోనా టెన్నిస్ టోర్నీ టైటిల్‌ను 6వ సీడ్, నార్వేకు చెందిన కాస్పర్ రూఢ్ చేజిక్కించకుఉన్నాడు. ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఫైనల్లో రూఢ్ 7-5, 6-3తో వరుససెట్లలో 7వ సీడ్ గ్రీక్‌కు చెందిన స్టెఫానిస్ సిట్సిపాస్‌ను చిత్తుచేశాడు. తొలి సెట్ ఇరువురు ఆటగాళ్లు చేసిక్కించుకొనేందుకు పోటాపోటీగా తలపడ్డారు. కానీ ఒక బ్రేక్ పాయింట్ సాధించి రూఢ్ ఆ సెట్‌ను చేజిక్కించుకోగా.. రెండో సెట్‌లో తొలుత రెండు బ్రేక్ పాయింట్లను కొల్లగొట్టి సునాయాసంగా ఆ సెట్‌నూ కైవసం చేసుకోవడంతోపాటు టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. దీంతో గత వారం మోంటే కార్లో ఫైనల్లో సిట్సిపాస్ చేతిలో ఓటమికి రూఢ్ బదులు తీర్చుకున్నాడు. మూడు సార్లు గ్రాండ్‌స్లామ్ టైటిల్ రన్నరప్ అయిన రూఢ్.. క్లేకోర్ట్ ఈవెంట్-250లో 10 టైటిళ్లను తన ఖాతాలో వేసుకోగా.. తాజాఆ మరో టైటిల్‌ను జతచేసి 11వ టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. ఈ టైటిల్‌ను చేజిక్కించుకోవడానికి ముందు రూఢ్ మూడు టోర్నీల్లో ఫైనల్‌కు చేరినా.. రన్నరప్‌గానే నిలిచాడు.

## చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ..

**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
టీమిండియాలో స్టార్ ప్లేయర్ గా కొనసాగుతున్న విరాట్ కోహ్లీ ఏ రేంజ్ లో క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అద్భుతమైన ఆట తీరుతో తన సత్తా ఏంటో ఇప్పటికే ప్రపంచ క్రికెట్ ప్రేక్షకులందరికీ కూడా అర్థమయ్యేలా చేశాడు విరాట్ కోహ్లీ.ఇక తన ఆటతీరుతో ఎన్నో రికార్డులను సైతం బద్దలు కొట్టాడు. వరల్డ్ లో క్రికెట్లో ఉన్న లెజెండ్స్ కెరియర్ కాలం మొత్తంలో సాధించిన రికార్డులను కోహ్లీ మాత్రం అతి తక్కువ సమయంలోనే బ్రేక్ చేశాడు అని చెప్పాలి. ఇలా విరాట్ కోహ్లీ ఖాతాలో ఎన్నో వందల రికార్డులు ఉన్నాయి. కానీ ఇంకా జట్టులోకి వచ్చి ఏదో నిరూపించుకోవాలనుకునే కొత్త ఆతగాడిలో ఉండే కసి.. విరాట్ కోహ్లీలో కనిపిస్తూ ఉంటుంది. అందుకే విరాట్ ను రికార్డుల రారాజు అని పిలుస్తూ ఉంటారు ప్రేక్షకులు. ఇంకొంతమంది అభిమానులు రన్ మిషన్ అని కూడా పిలుచుకుంటూ ఉండటం గమనార్హం. విరాట్ కోహ్లీ ఇప్పటికీ ఎన్ని రికార్డులు సాధించిన ఇంకా రికార్డులు వేట కొనసాగిస్తూనే ఉన్నాడు. ఇక ఇటీవల మరో అరుదైన రికార్డును సృష్టించాడు అని చెప్పాలి. ఐపిఎల్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు తరఫున ఆడుతున్న విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. ఒక జట్టు తరుపున అత్యధిక సిక్సర్లు బాదిన తొలి ఆటగాడిగా నిలిచాడు విరాట్ కోహ్లీ. ఇప్పటివరకు ఆర్సీబీ జట్టు తరఫున 250 సిక్సర్లు కొట్టాడు కోహ్లీ.ఇక ఆ తర్వాత స్థానంలో క్రిస్ గేల్ ఆర్ సి బి తరఫున 239 సిక్సర్లు కొట్టి రెండవ స్థానంలో కొనసాగుతున్నాడు. ఇక ఇదే జట్టు తరఫున ఏపీ డివిలియర్స్ 234 సిక్సర్లు కొట్టడం గమనార్హం. ఆ తర్వాత ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ 224 సిక్సర్లతో ఆ టీం తరఫున అత్యధిక సిక్సర్లు బాదిన ప్లేయర్గా కొనసాగుతున్నాడు.

# గుకేశ్‌కు టైటిల్ అతి పిన్న వయస్కుడిగా రికార్డు




**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
క్యాండిడేట్స్ చెస్ టోర్నమెంట్ టైటిల్‌ను 17ఏళ్ల భారత గ్రాండ్‌మాస్టర్ డి గుకేశ్ చేజిక్కించుకొని చరిత్ర సృష్టించాడు. ప్రపంచ టైటిల్‌ను చేజిక్కించుకున్న అతి పిన్న వయస్కుడిగా గుకేశ్ నిలిచాడు. ప్రపంచ ఛాంపియన్ టైటిల్ కోసం చైనాకు చెందిన డింగ్ లిరెన్‌తో తలపడనున్నాడు. గుకేశ్ కంటే ముందు 1984లో రష్యా ఆటగాడు గ్యారీ కాస్పరోవ్ ఈ టోర్నమెంట్‌ను 22 ఏళ్ల అతి పిన్న వయసులో గెలుచుకున్నాడు. సోమవారం జరిగిన 14వ, చివరి రౌండ్‌లో గుకేశ్.. అమెరికాకు చెందిన హికారు నకమురాతో గేమ్‌ను డ్రా చేసుకొన్నాడు. దీంతో 9పాయింట్లతో గ్రూప్ టాపర్‌గా నిలిచాడు. అదే సమయంలో, అతను ఫ్రాన్స్‌కు చెందిన ఫిరోజా అలిరెజాను ఓడించడం ద్వారా తన పాయింట్లను 8.5కి పెంచుకున్నాడు. అలీరెజా ఓటమితో, గుకేష్ టోర్నమెంట్‌లో నెపోమ్నియాచి, నకమురా, అమెరికాకు చెందిన ఫాబియానో కరువానాపై అర పాయింట్ ఆధిక్యం సాధించాడు. ఇక మహిళల టైటిల్‌ను టాంగ్ జోంగీ(చైనా) 7.5పాయింట్లు చేజిక్కించుకుంది. చివరి రౌండ్ గేమ్‌ను ఆమె డ్రా చేసుకొంది. ఇక భారత మహిళా గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి(2546పాయింట్లు) 2 స్థానంలో, ఆర్. వైశాలి(2475పాయింట్లు) 6.5పాయింట్లతో 7 వస్థానంలో నిలిచారు. ఈ టోర్నీ గెలిచిన రెండో భారతీయుడు గుకేశ్ రికార్డ్ నెలకొల్పాడు. అతనికి ముందు ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్ విశ్వనాథన్ ఆనంద్ 2014లో ఈ టోర్నీని గెలుచుకున్నాడు. అప్పుడు అతని వయస్సు 45 సంవత్సరాలు. విజయం అనంతరం గుకేశ్ మాట్లాడుతూ.. 'నేను చాలా సంతోషంగా ఉన్నాను. నేను ఆ ఉత్తేజకరమైన గేమ్‌ను చూస్తున్నాను (ఫ్యాబియో కరువానా, ఐయోన్ నెపోమ్నియాచ్చి మధ్య), అప్పుడు నేను నా సహౌద్యోగి (గ్రిగరీ గజెవ్‌స్కీ)తో కలిసి నడకకు వెళ్లానంటూ చెప్పుకొచ్చాడు. అది సహాయపడిందని నేను భావిస్తున్నాను అంటూ తెలిపాడు. ఆసియా క్రీడల్లో రజతం సాధించిన జట్టులో సభ్యుడైన గుకేశ్.. గతేడాది చైనాలో జరిగిన హాంగ్జౌ ఆసియా క్రీడల్లో రజత పతకం సాధించాడు. 2019లో భారతదేశపు అతి పిన్న వయస్కుడిగా, ప్రపంచంలో రెండవ అతి పిన్న వయస్కుడైన గ్రాండ్‌మాస్టర్ అయ్యాడు. విజేతగా నిలిచిన గుకేశ్ రూ.78.5 లక్షల నగదు బహుమతి దక్కింది.

# పంజాబ్ కెప్టెన్ పై సెహ్వాగ్ విమర్శలు?




**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఎంటర్టైన్మెంట్ ప్రస్తుతం ప్రేక్షకులందరికీ టీవీలకు అతుక్కుపోయేలా చేస్తుంది. ఇంకొంత మంది ప్రేక్షకులను స్టేడియం కు తరలి వచ్చేలా ప్రభావితం చేయడంలో సక్సెస్ అవుతుంది. ప్రస్తుతం దేశంలో ఎక్కడ చూసినా కూడా ఈ ఐపీఎల్ హడావిడినే కనిపిస్తుంది. ఒక రకంగా చెప్పాలంటే దేశవ్యాప్తంగా క్రికెట్ పండుగ కొనసాగుతూ ఉంది అని చెప్పాలి. ఇక ప్రతి మ్యాచ్ కన్నార్పకుండా వీక్షిస్తూ అసలు సిసలైన క్రికెట్ మజాని పొందుతు న్నారు ప్రేక్షకులు. ఇక అన్ని టీమ్స్ కూడా టైటిల్ పోరులో దూసుకుపోతూ అదిరిపో యే ప్రదర్శన చేస్తూ ఉన్నాయి. అయితే కొన్ని టీమ్స్ మాత్రం టైటిల్ ఫేవరెట్ గా బరిలోకి దిగి చివరికి నిరాశ పరుస్తూ ఉన్నాయి అని చెప్పాలి. ఇలాంటి టీమ్స్ లో అటు పంజాబ్ కింగ్స్ జట్టు కూడా ఒకటి. ఇప్పుడు వరకు 8 మ్యాచ్ లు ఆడిన పంజా బ్ కింగ్స్ జట్టు.. కేవలం రెండు మ్యాచ్లలో మాత్రమే విజయం సాధించింది. దీంతో పాయింట్ల పట్టికలో చివరి నుంచి రెండవ స్థానంలో కొనసాగుతూ ఉండడం గమా నార్హం. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఆ టీం ప్లే ఆఫ్ లోకి వెళ్లడం దాదాపు అసా ధ్యం అన్న విషయం అర్థమవుతుంది. అయితే ప్రస్తుతం రెగ్యులర్ కెప్టెన్ ధావన్ అందుబాటులో లేకపోవడంతో ఆల్రౌండర్ సామ్కరణ్ కెప్టెన్సీ అందుకున్నాడు. అయితే అతని కెప్టెన్సీ తో మాత్రం తీవ్ర స్థాయిలో విమర్శలు ఎదుర్కొంటున్నాడు అని చెప్పాలి. ఈ క్రమంలోనే పంజాబ్ కింగ్స్ కెప్టెన్ సామ్కరణ్ పై టీమిండియా మాజీ ప్లేయర్ వీరేంద్ర సెహ్వాగ్ విమర్శలు గుప్పించాడు. ఒకవేళ తాను అయితే కరన్ కు ఆల్రౌండర్ గా జట్టులో చోటు ఇవ్వను అంటూ తేల్చి చెప్పాడు. ఆల్రౌండర్ అంటే బౌలింగ్ లోనో బ్యాటింగ్ లోను జట్టును గెలిపించాలి. కానీ ఏ విభాగంలోనూ ఆడని ఆటగాడితో ఎలాంటి ఉపయోగం లేదు అంటూ కాస్త ఘాటుగానే విమర్శల గుప్పించాడు వీరేంద్ర సెహ్వాగ్.

# తీరు మారని పాక్ ఆటగాళ్లు..




**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
పాకిస్థాన్ క్రికెట్ జట్టు తన తప్పుల నుంచి ఎప్పటికీ నేర్చుకోదు. ఈ టీమ్ ఇటీవలే మిలటరీ ట్రైనింగ్ తీసుకుంది. ఇది కాకుండా, ఫిట్‌నెస్‌ను మెరుగుపరచడానికి జట్టు పాకిస్తాన్ సైన్యంతో అనేక కసరత్తులు, శిక్షణలు ఇప్పించింది.అయితే, ఇప్పుడు మళ్లీ మైదానంలో జట్టు అదే తీరు చూస్తోందని ఈ శిక్షణ అంతా పనికిరాదని తేలినట్లు తెలుస్తోంది. న్యూజిలాండ్‌తో జరుగుతున్న మూడో టీ20 మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టు ఫీల్డింగ్ మళ్లీ జోక్‌గా మారింది. పాకిస్తాన్ ఆటగాళ్ళు మార్క్ చాప్‌మన్ క్యాచ్‌ను మూడుసార్లు జారవిడిచారు. దీని కారణంగా పాకిస్తాన్ జట్టు చివరికి మ్యాచ్‌లో ఓడిపోయింది. పాక్ నుంచి విజయాన్ని కైవసం చేసుకున్న ఆటగాడు చాప్‌మన్. ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్‌ను పాక్ బౌలర్లు ఔట్ చేయలేకపోయారు. ఈ సమయంలో ఈ బ్యాట్స్‌మెన్ క్యాచ్‌ను వదిలివేయడం మూడుసార్లు చోటు చేసుకుంది.తొలిసారిగా, షాదాబ్ ఖాన్ బౌలింగ్‌లో లెగ్ బ్రేక్, చాప్‌మన్ స్లాగ్ స్వీప్ ఆడాడు. బంతి నేరుగా నసీమ్ షా వద్దకు వెళ్లగా, ఈ సులభమైన క్యాచ్‌ను నసీమ్ వదులుకున్నాడు. రెండోసారి చాప్‌మన్ స్క్వేర్ కట్ ఆడాడు. కానీ, మరోసారి పాకిస్థాన్ క్యాచ్‌ని వదులుకుంది. అబ్రార్ అహ్మద్ వేసిన లెంగ్త్ బంతిని చాప్‌మన్ నేరుగా బౌలర్ వైపు కొట్టడంతో జట్టు పరిస్థితి దారుణంగా మారింది. అబ్రార్‌కు ప్రతిస్పందించడానికి ఎక్కువ సమయం లేదు. చాప్‌మన్ మూడవ క్యాచ్‌ను కూడా వదిలేసింది. పాకిస్థాన్ జట్టు ఆర్మీ స్కూల్ ఆఫ్ ఫిజికల్ ట్రైనింగ్‌లో సైనిక శిక్షణ తీసుకున్నట్లు తెలిసిందే. అయితే, ఈ ఫీల్డింగ్ చూశాక ఆ జట్టుకు ఏమీ కాదనే మాట ఇప్పుడు వినిపిస్తోంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 178 పరుగులు చేసింది. జట్టు తరపున షాదాబ్ ఖాన్ అత్యధికంగా 41 పరుగులు చేశాడు. న్యూజిలాండ్ తరపున ఇష్ సోధి 2 వికెట్లు తీశాడు. ఇది కాకుండా, మార్క్ చాప్‌మన్ న్యూజిలాండ్‌కు విజయాల వీరుడు. చాప్‌మన్ 42 బంతుల్లో 87 పరుగులు చేశాడు. ఈ విధంగా న్యూజిలాండ్ 18.2 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 179 పరుగులు చేసి విజయం సాధించింది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

## బ్యూటీ షూటింగ్ షురూ



**జై భీమ్ న్యూస్ ,సినిమా:**

బ్యూటీ షూటింగ్ షురూడైరెక్టర్ మారుతి టీమ్ ప్రోడక్ట్, వానరా సెల్యూలాయిడ్ సంయుక్త నిర్మాణంలో రావు రమేష్ ప్రధాన పాత్రలో అంకిత్ కొయ్య, విశాఖ ధిమన్ హీరో, హీరోయిన్లుగా రూపొందనున్న చిత్రం 'బ్యూటీ'. బాల సుబ్రహ్మణ్యమ్ దర్శకత్వంలో ఎ.విజరు పాల్ రెడ్డి నిర్మాతగా, ప్రకాష్ రౌతు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా దీన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్ర పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లోని ఫిలింనగర్ దైవ సన్నిధానంలో జరిగాయి. దర్శకుడు మారుతి క్లాప్ కొట్టగా, మరో దర్శకుడు బుచ్చిబాబు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకులు వీర శంకర్, సుబ్బు మంగాదేవి, డార్లింగ్ స్వామి తదితరులు పాల్గొన్నారు. లవ్ అండ్ ఫ్యామిలీ ఎమోషనల్‌గా తెరకెక్కబోతున్న ఈ చిత్రం మే రెండు నుండి హైదరాబాద్ పరిసర పాంతాల్లో రెగ్యులర్ షూటింగ్ జరుపుకోనుంది. విజరు బుల్గానిన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాకు సిద్ధం మనోహర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్‌గా, సురేష్ భీమగాని ఆర్ట్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

## దేశ రాజధానిలో కమల్‌హాసన్ 'థగ్ లైఫ్'




**జై భీమ్ న్యూస్ ,సినిమా :**

లోకనాయకుడు కమల్‌హాసన్ హీరోగా దిగ్గజ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'థగ్ లైఫ్'. వీరిద్దరి కాంబినేషన్ లో ఇంతకు ముందు 'నాయగన్' (నాయకుడు) సినిమా వచ్చింది. బాంబే బ్యాక్‌డ్రాప్‌లో 1987లో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. ఇక ఈ సినిమా అనంతరం సుమారు 37 ఏండ్ల తర్వాత వీరిద్దరి కాంబినేషన్ లో 'థగ్ లైఫ్' తెరకెక్కుతుంది. అయితే ఈ సినిమా షూటింగ్ కొన్నిరోజులు వాయిదా పడిన విషయం తెలిసిందే. తమిళనాడులో లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఈ చిత్ర షూటింగ్‌ను వాయిదా వేసింది. తాజాగా తొలి దశలో తమిళనాడులో ఎన్నికలు పూర్తవ్వడంతో ఈ సినిమా షూటింగ్‌ను మళ్లీ ప్రారంభించారు. ఈ చిత్రం తాజా షెడ్యూల్ ఢిల్లీలో ఆరంభమైంది. ఈ విషయాన్ని చిత్రయూనిట్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. ఈ సినిమాలో త్రిష కథానాయికగా కనిపించనుండగా.. జయం రవి, గౌతమ్ కార్తీక్ పోషిస్తున్నారు. గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో కమల్‌హాసన్ రంగరాయ శక్తివేల్ నాయకర్ పాత్రలో కనిపించనున్నారు. అనౌన్స్‌మెంట్ వీడియోలో శత్రువులతో పోరు చేస్తూ యాక్షన్ మోడ్‌లో కనిపించారు కమల్. వచ్చే ఏడాది ప్రథమార్థంలో రెగ్యులర్ చిత్రీకరణ మొదలు కానుంది.

## 25 సెంటర్లలో వంద రోజులు

**జై భీమ్ న్యూస్ ,సినిమా :**



క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, తేజ సజ్జా పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ 'హను-మాన్' 25 కేంద్రాలలో 100 రోజుల రన్ పూర్తి చేసుకుంది.ఏ మాత్రం అంచనాల్లేకుండా సంక్రాంతి కానుకగా వచ్చిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్టయింది. గుంటూరుకారం లాంటి సినిమాల్ని కూడా అధిగమించి సిసలైన బ్లాక్ బస్టర్ అనిపించుకుంది.ఇప్పుడీ సినిమా 25 కేంద్రాల్లో వంద రోజులు పూర్తిచేసుకోవడం మరో పెద్ద ఫీట్. ఓ సినిమా 2-3 వారాలు నిలబడ్డమే గగనంగా ఉన్న ఈ రోజుల్లో హనుమాన్ సినిమా ఏకంగా వంద రోజులాడి సంచలనం సృష్టించింది.92 ఏళ్ల టాలీవుడ్ చరిత్రలో హను-మాన్ ఆల్ టైమ్ సంక్రాంతి బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఈ ఫాంటసీ అడ్వెంచర్ ప్రపంచవ్యాప్తంగా 300 కోట్ల రూపాయల గ్రాస్ సాధించింది. ఓవర్సీస్‌లో 5 మిలి యన్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. రీజనబుల్ టిక్కెట్ ధరలు ఉన్నప్పటికీ, హను-మాన్ అనేక బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టింది. ఈ చిత్రం పాన్ ఇండియా లెవెల్లో విడుద లైంది. ఇది హిందీతో సహా అన్ని భాషలలో కమర్షియల్ హిట్‌గా నిలిచింది. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ పై నిరంజన్ రెడ్డి ఈ సినిమాను నిర్మించాడు. 28వ తేదీన జీ తెలుగులో ఈ సినిమాను టెలికాస్ట్ చేయబోతున్నారు.

# 'సుడిగాడు 2' కథ నేనే రాస్తున్నా

**జై భీమ్ న్యూస్ ,సినిమా:**

అల్లరి నరేష్ నటించిన 'సుడిగాడు' చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. స్పూఫ్, కామెడీ సన్నివేశాలతో 2012లో వచ్చిన ఈ సినిమా.. అందరినీ ఆకటుకుంది. భీమినేని శ్రీనివాసరావు తెరకెక్కించిన ఈ సినిమాకు స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి రచయితల్లో ఒకరిగా పనిచేశాడు. అప్పట్లో సుడిగాడు సినిమాను రూ.7 కోట్లు పెట్టి తీస్తే.. ఏకంగా రూ.32 కోట్లు వసూలు చేసింది. ఆ బ్లాక్ బస్టర్ సినిమాకు కొనసాగింపుగా సుడిగాడు 2 వస్తుందని హీరో అల్లరి నరేష్ చెప్పాడు. అల్లరి నరేశ్ హీరోగా నూతన దర్శకుడు మల్లి అంకం తెరకెక్కించిన చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు'. ఈ సినిమా ట్రైలర్ సోమవారం విడుదల అయింది. ట్రైలర్ విడుదల సందర్భంగా అల్లరి నరేష్ మాట్లాడుతూ.. సుడిగాడు 2 వస్తుందని తెలిపాడు. 'నా కెరీర్‌లో ఆల్ టైం బ్లాక్ బస్టర్ అయిన సుడిగాడు సినిమాకు సీక్వెల్ తీసుకొస్తాం. సుడిగాడు 2 కథ నేనే రాస్తున్నాను. ప్రస్తుతం పార్ట్ 2కు సంబంధించి స్క్రిప్ట్ పనులు జరుగుతున్నాయి. త్వరలోనే అధికారికంగా అనౌన్స్ చేస్తాం' అని అల్లరి నరేష్ తెలిపాడు. సుడిగాడు సీక్వెల్ వచ్చే ఏడాదిలో విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి. ఆ ఒక్కటీ అడక్కు చిత్రంలో అల్లరి నరేశ్ సరసన ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తున్నారు. వెన్నెల కిశోర్, వైవా హర్ష తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది.



ఈ సినిమాను వేసవి కానుకగా మే 3న ప్రేక్షకుల ముందుకు వస్తోంది.

# సత్యభామ రిలీజ్‌కు రెడీ

**జై భీమ్ న్యూస్ ,సినిమా :**

సత్యభామ రిలీజ్‌కు రెడీకాజల్ అగర్వాల్ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'సత్యభామ'. ఈ సినిమాను మే 17న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు మేకర్స్ సోమవారం ప్రకటించారు. ఈ సినిమాలో కాజల్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ క్యారెక్టర్‌లో నటిస్తోంది. అమరేందర్ అనే కీలక పాత్రను నవీన్ చంద్ర పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. 'మేజర్' చిత్ర దర్శకుడు శశికిరణ్

తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో




దర్శకుడు సుమన్ చిక్కాల దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ కోసం డిజైన్ చేసిన వీడియో క్రియేటివ్‌గా ఉంది. క్రైమ్ సీన్ నుంచి రికవరీ చేసిన గన్ విడి పార్ట్స్ లోడ్ చేసి కాజల్ షూట్ చేయగా..

అది క్యాలెండర్‌లో మే 17 డేట్‌ను టార్గెట్ చేస్తూ దూసు కెళ్తుంది. ఈ సినిమా రిలీజ్‌ను ఇలా ఇన్నోవేటివ్‌గా మే కర్స్ అనౌన్స్ చేయటం విశేషం. ఈ సినిమా నుంచి ఇప్పటిదాకా రిలీజ్ చేసిన కంటెంట్‌కు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పటికే క్రియేట్ అయిన బజ్‌తో ఈ సినిమా సూపర్ హిట్ అవుతుందనే నమ్మకంతో ఉన్నారు మేకర్స్.

# వాళ్లతో గొడవ పడటం మంచిది కాదు



**జై భీమ్ న్యూస్ ,సినిమా :**

వలసల సమయంలో జనాభా విస్తరించడం గురించి దర్శకుడు పూరి జగన్నాథ్ మాట్లాడారు. యూట్యూబ్ వేదికగా వివిధ అంశాలపై తన అభిప్రాయాన్ని పంచుకుంటున్న పూరి.. తాజాగా మరో ఆసక్తికర విషయంతో ముందుకొచ్చారు. 'పూరి మ్యూజింగ్స్'లో భాగంగా ఈసారి చైనీస్, జపనీస్ గురించి మాట్లాడారు.'వలసల సమయంలో మనుషులు ప్రపంచమంతా విస్తరించారు. కొంత మంది యూరప్ చేరుకుంటే మరికొందరు భారత్‌కు వచ్చారు. ఇంకొంతమంది మాత్రం హిమాలయాల వెనక ఏముందో చూడాలని దాన్ని ఎక్కే ప్రయత్నం చేశారు. ఆ ప్రయత్నంలో వారంతా కొన్ని వందల సంవత్సరాలు ఆ మంచుకొండల్లోనే బతకాల్సి వచ్చింది. మంచులో ఉండే జంతువులను వేటాడుతూ.. వాటి చర్మంతో చేసిన దుస్తులు వేసుకొని బతికారు. వాళ్లకు సరైన పౌష్టికాహారం దొరక్క ఎముకల్లో ఎదుగుదల లోపించి పొట్టిగా తయారయ్యారు. ఆ చలికి సూర్యుడిని చూడలేక కళ్లు చిన్నవిగా చేసుకొని చూడడం ప్రారంభించారు. కాలక్రమేణా వాళ్ల కళ్లు చిన్నవిగా మారిపోయాయి. దీన్నే 'ఎపికాంథిక్ ఫోల్డ్' అంటారు. ఛాలెంజింగ్ వాతావరణంలో వాళ్ల రూపురేఖలు

మారిపోయి తెల్లగా.. పొట్టిగా.. చిన్న కళ్లతో ఒక జాతి తయారైంది. ఆ జాతి కొన్ని రోజులకు హిమాలయాలు దిగి అటూ..ఇటూ.. వెళ్లిపోయి స్థిరపడింది. వాళ్లే జపనీస్, చైనీస్, కొరియన్స్'. 'అదే సమయంలో భారత్ వచ్చి అడవుల్లో తిరిగిన మనుషులంతా ఎప్పుడు.. ఏ జంతువు దాడి చేస్తుందా అని అనుక్షణం కళ్లు తెరుచుకొని బతికారు. అందుకే మనకు కళ్లు పెద్దవిగా ఉంటాయి. అయితే, 'ఎపికాంథిక్ ఫోల్డ్' ఉన్న మనుషులు చాలా బలవంతులు. వాళ్ల డీఎన్ఏ మారిపోయింది.

కఠినమైన వాతావరణంలోను బతకడం నేర్చుకున్నారు. వీళ్లందరూ మానసికంగా కూడా దృఢంగా.. ఎప్పుడూ మౌనంగా ఉంటారు. ఒంటరితనం అని అనిపించదు. ఓపిక, సహనం వాళ్ల రక్తంలో ఉంటాయి. మానవ సంబంధాలకు విలువనిస్తారు. వాళ్లతో గొడవ పెట్టుకోవడం అంత మంచిది కాదు.

# నాకు కారు లేదు.. అమ్మేశా



**జై భీమ్ న్యూస్ ,సినిమా :**

ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేయడం కోసం పోలిం గ్ కేంద్రానికి నటుడు విశాల్ సైకి ల్‌పై రావడం అంతటా వైరల్‌గా మారిన విషయం తెలిసిందే.హీరో విజయ్‌ను స్ఫూర్తిగా తీసుకునే ఆయన ఈవిధంగా చేశారని చాలా మంది మాట్లాడుకున్నారు. ఈ విష యంపై తాజాగా జరిగిన 'రత్నం' ఈవెంట్‌లో విశాల్ స్పందించారు. అందరూ అనుకుంటున్నట్లు తాను విజయ్‌ను ఫాలో కాలేదన్నారు. "వి జయ్ అంటే నాకెంతో ఇష్టం. ఎ న్నో ఇబ్బందులు, అవమానాలు ఎదుర్కొని అతడు ఈ స్థాయికి వచ్చాడు. విమర్శలు వచ్చినప్పుడు మానసికంగా కుంగుబాటుకు గురవుతాం. ఆ బాధను తట్టుకుని స్టార్‌గా ఎదగడం సాధారణ విషయం కాదు. అందుకే అతడంటే నాకెంతో ఇష్టం. వ్యక్తిగత కారణాల వల్ల ఆరోజు పోలింగ్ కేంద్రానికి సైకిల్‌పై వెళ్లా. విజయ్‌ను ఇమిటేట్ చేయ డం కోసం అలా చేయలేదు. ప్రస్తుతం నా తల్లిదండ్రులకు మాత్రమే కారు ఉంది. నా కు లేదు. కొంతకాలం క్రితం అమ్మేశా. నగ రంలో రోడ్లు దారుణంగా ఉన్నాయి. సైకి ల్‌పై అయితే ఎటువంటి ఇబ్బందిలేకుండా ప్రశాంతంగా ప్రయాణించవచ్చు అనిపించింది" అని అన్నారు. అనంతరం పెళ్లి గురించి మాట్లాడుతూ.. "నేను తప్పకుండా పెళ్లి చేసుకుంటా. ఇంట్లోవాళ్లందరూ నా పెళ్లి కోసమే ఎదురుచూస్తున్నారు. సౌత్ ఇండియన్ ఆర్టిస్ట్ అసోసియేషన్ కోసం భవనం నిర్మించిన వెంటనే పెళ్లి చేసుకుంటా. ప్రస్తుతం అది నిర్మాణదశలో ఉంది. ఆ భగవంతుడు నాకోసం ఒక అమ్మాయిని పుట్టించే ఉంటాడు. తప్పకుండా ఆమె నాకోసం ఎదురుచూస్తుంటుంది" అని తెలిపారు. తాను రాజకీయాల్లోకి వస్తానని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేస్తానన్నారు.

# వేసవిలో చెమటకాయలు రాకుండా ఉండాలంటే..

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**
వేసవి కాలం వచ్చిందంటే వేడి, చెమటలు, ఇక చెమటకాయలు కూడా వస్తాయన్న విషయం తెలిసిందే.. అయితే మనం ఎంత జాగ్రత్తలు తీసుకున్నా కూడా ఏదొక సమస్యలు వెంటాడుతుంటాయి..చెమటకాయలు, దురదలు ఎక్కువగా ఇబ్బంది పెడతాయి.. వీటినుంచి బయట పడాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలని నిపుణులు చెబుతున్నారు.. ఇక ఆలస్యం లేకుండా ఆ టిప్స్ ఏంటో తెలుసుకుందాం.. చర్మ సమస్యలతో బాధపడే వారు ముల్తానీ మట్టిని వాడడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. మనకు కావల్సినంత ముల్తానీ మట్టిని నీటిలో వేసి ఒక గంట పాటు నానబెట్టాలి. తరువాత నీటిని తీసేసి ఇందులో చందనం పొడి వేసి కలపాలి.. ఆ తర్వాత శరీరం పై, ముఖానికి అప్లై చేసి ఆరాక కడిగేసుకుంటే బాగా చల్లగా అవ్వడం మాత్రమే కాదు.. చెమటకాయలు వెంటనే తగ్గిపోతాయి.. ఇక వేపాకులు యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలను కలిగి ఉంటాయి. వేప నీటితో స్నానం చేయడంతో వేప కాయల రసాన్ని లేదా నూనెను రాసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. అలాగే వేప ఆకులను పేస్ట్ గా చేసి చర్మంపై కూడా రాసుకోవచ్చు. చివరగా సోడా ఉప్పును కొద్దిగా తీసుకొని నీళ్లు పోసి బాగా కలపాలి.. ఆ మిశ్రమాన్ని దురదలు ఎక్కువగా ఉన్న దగ్గర పూతలాగా రాసుకోవాలి.. ఆరిన తర్వాత చల్లని నీళ్లతో కడిగేసుకుంటే చాలు ఎండాకాలంలో వచ్చే చర్మ సమస్యలు మాయం అవుతాయి..

# పానీపూరిని ఇష్టంగా లాగిస్తున్నారా?

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**
పానీపూరి.. ఆహా చెబుతుంటేనే నోరు ఊరిపోతుంది కదూ.. ఇక తినాలని అనిపిస్తుంది కదూ.. అవును ఆ రుచి ముందు మిగతా రుచులు వేరయా.. పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా అందరూ దీనిని ఇష్టంగా తింటూ ఉంటారు.. టేస్ట్ బాగుంది కదా అని అతిగా తింటే ఇక ప్రాణాలకే ముప్పు అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. ఈరోజుల్లో కల్తీగాళ్ళు ఎక్కువ అవుతున్నారు.. పది రూపాయల పెట్టి తినే దాన్ని కూడా కల్తీ చేస్తున్నారు..ఇలా చాలా సార్లు పానీపూరీ విషయంలో కూడా ఇలాంటి విషయాలు వెలుగులోకి వచ్చాయి. పానీపూరీని తయారు చేసే వారు నకిలీ మసాలాలను వాడుతున్నారని బయట పడింది.. ఇదిలా ఉండగా.. ఇప్పుడు పానీపూరి గురించి మరో భయంకరమైన నిజం బయటకు వచ్చింది.. పానీపూరీ నీళ్లల్లో యాసిడ్ కలిపి అమ్ముతున్నారని తాజాగా వెలుగులోకి వచ్చింది. నీటిలో యాసిడ్ కలపడం వల్ల పానీపూరీ రుచి పెరుగుతుందని, ఇక తమ దగ్గరే తింటారని భావిస్తున్నారని అధికారులు చెబుతున్నారు.. పానీపూరి నీళ్లల్లో యాసిడ్ వేశారని గుర్తించి జాగ్రత్త పడటం మంచిదని నిపుణులు చెబుతున్నారు.. ఎలా గుర్తించాలో ఇప్పుడు తెలుసుకుందాం.. నీటి రంగు చాలా తేలికగా మారితే వారు నీటిలో యాసిడ్ కలపారని అర్థం.. స్టీల్ బౌల్ లో ఇస్తే దాని అంచుల చుట్టూ మచ్చలు ఏర్పడుతాయి.. ఇక గొంతులో మంట, చికాకుగా ఉండటం, అలాగే కడుపులో మంట ఉంటుంది.. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే అప్రమత్తం అవ్వడం మంచిది.. తోటివారిని అప్రమత్తం చెయ్యడం చెయ్యాలి.. సురక్షితమైన ప్రాంతాల్లో మాత్రమే తినడం మంచిది..

# ఎండాకాలంలో బెల్లంను తింటున్నారా?


**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**




ఎండాకాలం వచ్చేసింది.. ఎండలు మండిపోతున్నాయి.. ఆహారం విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలి.. నీటిశాతం ఎక్కువగా ఉండే కాయలను తీసుకోవడంతో పాటుగా సమయానికి తీసుకోవాలి..నీటిని కూడా ఎక్కువగా తీసుకోవాలి.. అయితే ఎండాకాలంలో బెల్లం తీసుకుంటే వేడి అని కొందరు నమ్ముతారు.. కానీ నిపుణులు ఎం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.. బెల్లం ఆరోగ్యానికి చాలా మంచిది.. అందుకే రోజుకు ఒక ముక్క బెల్లంను తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిదని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.. కొందరు బెల్లంను టీలో వేసుకొని తాగుతారు.. మరికొంత మంది బెల్లంను నీళ్లలో కలుపుకొని తాగుతారు.. ఎలా తీసుకున్నా ఆరోగ్యానికి మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. రక్త హీనత సమస్య నుంచి బయట పడేస్తుంది.. రక్తంలో హేమోగ్లోబిన్ శాతాన్ని పెంచుతుంది.. జీర్ణ వ్యవస్థ కూడా మెరుగవుతుందట. మనం తిన్న ఆహారం వెనువెంటనే జీర్ణం అవుతూ ఉంటుంది.. అంతేకాదు గ్యాస్, కడుపు ఉబ్బరం సమస్యలు కూడా పూర్తిగా తగ్గిపోతాయి.. అలాగే బాడీ పెయిన్స్ రాకుండా కూడా సహాయపడుతుందట. ముఖ్యంగా శరీరంలో రోగ నిరోధక శక్తి పెంచుతుందట. గుండె పని తీరును మెరుగు పరుస్తుంది.. షుగర్ వ్యాధి ఉన్న వాళ్లు కూడా బెల్లంను తీసుకుంటే మంచిదే.. వేడిని తగ్గిస్తుంది.. రోజు ఒక చిన్న ముక్క ను తీసుకోవడం అలవాటు చేసుకోండి..

# ఆ మసాలా ఉత్పత్తుల్లో క్యాన్సర్ కారకాలు

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**
ఎవరెస్ట్, ఎండీహెచ్ కంపెనీలకు చెందిన పలు మసాలా ఉత్పత్తులపై సింగపూర్, హాంకాంగ్ నిషేధం విధించిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అలర్ట్ అయింది. ఆయా మసాలా ఉత్పత్తుల్లో క్యాన్సర్ కారక ఇథిలీన్ ఆక్సైడ్ ఉందని సింగపూర్, హాంకాంగ్ గుర్తించిన నేపథ్యంలో ముందుజాగ్రత్త చర్యలను చేపట్టే దిశగా సర్కారు నడుం బిగించింది. మనదేశంలోని అన్ని మసాలా ఉత్పత్తులకు సంబంధించిన శాంపిళ్లను సేకరించాలని భారత సర్కారు సంబంధిత విభాగాలకు ఆదేశాలు జారీ చేసింది. ఈమేరకు దేశంలోని ఫుడ్ కమిషనర్లు అందరినీ అప్రమత్తం చేసింది. ఇప్పటికే అన్ని కంపెనీల మసాలా ఉత్పత్తుల శాంపిళ్ల సేకరణ ప్రక్రియ ప్రారంభమైనట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. మూడు నాలుగు రోజుల్లోగా దేశంలోని అన్ని ప్రముఖ కంపెనీల మసాలా ఉత్పత్తుల తయారీ యూనిట్ల నుంచి శాంపిళ్ల సేకరణ పూర్తవుతుందని తెలిపాయి. వాటిని ల్యాబ్‌కు పంపించాక.. తనిఖీ రిపోర్టు రావడానికి 20 రోజుల టైం పడుతుందని పేర్కొన్నాయి.ఎవరెస్ట్, ఎండీహెచ్ మసాలా ఉత్పత్తుల్లో 'ఇథిలీన్ ఆక్సైడ్' మూలాలను గుర్తించారు. ఇది 10.7 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ ఉష్ణోగ్రతల వద్ద మండే స్వభావాన్ని కలిగిన రంగులేని వాయువు అని సుగంధ ద్రవ్యాల బోర్డు నిర్వచించింది. ఇథిలీన్ ఆక్సైడ్ అనేది క్రిమిసంహారకంలా, ధూమపాన ఉత్పత్తిలా, స్టెరిలైజింగ్ ఏజెంట్‌లా ప్రతికూల ప్రభావా లను కలగజేస్తుందని అంటారు. వైద్య పరికరాలను క్రిమిరహితం చేయడానికి, సుగంధ ద్రవ్యాలలోని సూక్ష్మజీవుల కాలుష్యాన్ని తగ్గించడానికి ఇథిలీన్ ఆక్సైడ్‌ను వాడుతుంటారు. దీన్ని సహజ వనరులతో




పాటు నీటితో నిండిన నేల, పేడ, బురదల నుంచి ఉత్పత్తి చేయొచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ)కు చెందిన ఇంటర్నే షనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ (ఐఏఆర్సీ) ఇథిలీన్ ఆక్సైడ్‌ను గ్రూప్ 1 కార్సినోజెన్‌గా వర్గీకరించింది. అంటే.. దీనివల్ల మనుషుల్లో క్యాన్సర్‌కు కారణమయ్యే రిస్క్ ఉంటుంది.

# జొన్న రొట్టెలు తినడం వల్ల లాభాలు..!



**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**
మన చుట్టూ పండేటువంటి వాటిలో కూడా ఆరోగ్యానికి చాలా మేలు చేసే తృణధాన్యాలు కూడా ఉంటాయి. ముఖ్యంగా ఈ ధాన్యాల వల్ల మనకు చాలా లాభాలు కూడా ఉంటాయి. అలాంటి వాటిలో జొన్నలు కూడ ఒకటి.చాలా మంది వీటితో రొట్టెలు వంటివి చేసుకుంటూ ఉంటారు. ఎక్కువగా షుగర్ వ్యాధిగ్రహస్తులు కూడా వీటిని తింటూ ఉంటారు. ఈ జొన్నల వల్ల మనం అధిక రక్తపోటు సమస్యలను మలబద్ధకం ఇతరత్తర సమస్యలను కూడా నివారించుకోవచ్చు. జొన్నలు ఎక్కువగా ఆఫ్రికా వంటి ప్రాంతాల లో ఎక్కువగా పండుతాయి. జొన్న పిండితో తయారు చేసిన వంటలను తినడం వల్ల మరిన్ని లాభాలు కలుగుతాయి. ముఖ్యంగా జీర్ణ క్రియ మెరుగుపడడం గుండెపోటు రాకుండా ఉండడం బరువు తగ్గడం వంటి వాటికి ఉపయోగపడుతూ ఉంటాయి. జొన్నలలో ఎక్కువగా ప్రోటీన్ ఫైబర్ వంటివి లభిస్తాయి. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు ఫినాలిక్ సమ్మేళనాలు వంటివి ఈ జొన్నలలో లభిస్తాయి. శరీరంలోని కొండే పేగుల కదలికలను కూడా చురుకుగా చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయి. ఫైబర్, గట్ వంటి బ్యాక్టీరియాను అభివృద్ధి చేయడానికి ఈ జొన్నలు సహాయపడతాయి. జొన్నలతో తయారు చేసినటువంటి ఆహారాన్ని తినడం వల్ల ఎముకలు దృఢంగా మారుతాయి. శరీరంలో ఉండే వ్యర్థ కొవ్వు పదార్థాలను నియంత్రించడానికి చాలా సహాయపడతాయి. జొన్న లో ఉండే ఫినాలి యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో ఉండేటువంటి మంట అధిక ఒత్తిడిని సైతం తగ్గించడానికి సహాయపడతాయి. ముఖ్యంగా జొన్న రొట్టెలను తినడం వల్ల అధిక బరువు సమస్య నుంచి బయటపడవచ్చు ఇందులో ఉండే ఫైబర్ ప్రోటీన్ ల వల్ల ఎక్కువ లాభాలు ఉంటాయి. కాబట్టి ఐదు సంవత్సరాల పైబడిన పిల్లలు కూడా వీటిని తినడం మరింత మంచిది. జొన్న రొట్టెలు కాల్చేటప్పుడు కాస్త నువ్వు గింజలు కూడా రొట్టెల మీద చల్లుకొని తినడం వల్ల మరింత టేస్ట్ గా ఉంటాయి. వీటితోపాటు మరిన్ని పోషకాలు కూడా లభిస్తాయట.

# కంటి ఆరోగ్యం మెరుగుపడాలంటే?

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**
ఈ రోజుల్లో చాలా మందికి కూడా చిన్న వయసులోనే కంటి సమస్యలు వస్తున్నాయి. అందుకే క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. ఎందుకంటే కంటి పరీక్షలు చేయించుకోవడం వల్ల ఏవైనా కంటి సమస్యలు ఉంటే మనం స్టార్టింగ్ స్టేజ్ గుర్తించవచ్చు. దీంతో మనం తగిన జాగ్రత్తలు తీసుకోవడం వల్ల సమస్య మరింత తీవ్రతరం కాకుండా ఉంటుంది. ముఖ్యంగా మన చేతులతో తరుచూ కళ్లను తాకకూడదు. కళ్లను రుద్దకూడదు. అవసరమైతే మన చేతులను శుభ్రంగా కడిగి ఆ తరువాత కళ్లను తాకడం మంచిది. చేతులపై అనేక రకాల వైరస్, బ్యాక్టీరియాలు ఉండే అవకాశం ఉంటుంది. అదే చేతులతో కళ్లను తాకడం వల్ల కంటికి ఇన్ఫెక్షన్ లు వచ్చే అవకాశం ఉంది. కనుక చేతులను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవడం మంచిది. అలాగే కళ్లు పొడిబారకుండా ఉండడానికి గానూ రోజూ తగినన్ని నీళ్లు తాగడం చాలా అవసరం. నీరు తాగడం వల్ల కళ్లు పొడిబారకుండా ఉండడంతో పాటు కళ్ల ఎరుపుదనం కూడా తగ్గుతుంది. అలాగే రోజూ కంటి వ్యాయామాలు చేయడం కూడా చాలా అవసరం.కంటి వ్యాయామాలు చేయడం వల్ల కంటి కండరాలు బలంగా తయారవుతాయి. దీంతో కంటిచూపు మెరుగుపడుతుంది.కంటి ఆరోగ్యం మెరుగుపడి దృష్టి లోపాలు తగ్గాలంటే టివి, సెల్ ఫోన్ వంటి వస్తువుల వాడకాన్ని తగ్గించడంతో పాటు సరైన ఆహారాన్ని తీసుకోవడం కూడా చాలా ముఖ్యం. కంటి ఆరోగ్యం మరియు చూపు మెరుగుపడాలంటే మనం తీసుకోవాల్సిన ఆహారాలతో పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కూడా ఇప్పుడు తెలుసుకుందాం. కంటి ఆరోగ్యం మెరుగుపడాలంటే పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం చాలా ముఖ్యం. క్యారెట్, ఆకుకూరలు, సిట్రస్ పండ్లు, గింజలతో పాటు జింక్, కాపర్, విటమిన్స్, మినరల్స్ ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవడం



చాలా ముఖ్యం. మన శరీరంలో కళ్లు ముఖ్యమైన అవయవా లు. ఇవి మన జీవితంలో చాలా ముఖ్య పాత్రను పోషిస్తాయని చెప్పవచ్చు. మన శరీర ఆరోగ్య కోసం ఎంత శ్రద్ధ తీసుకుం టామో మన కళ్ల ఆరోగ్యం గురించి కూడా అంతే శ్రద్ధ తీసుకోవాలి. కాబట్టి ఖచ్చితంగా పైన తెలిపిన జాగ్రత్తలు ఖచ్చితంగా తీసుకోండి. కళ్ళని ఆరోగ్యంగా ఉంచుకోండి.

# కళ్లు ఉప్పు వాడుతున్నారా?

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**
వంటల్లో సుగంధ ద్రవ్యాలను వాడినా, ఖరీదైన మసాలాలను వాడినా కూడా ఉప్పు, కారం సరిగ్గా సరిపోకుంటే మాత్రం రుచిగా ఉండదు.. ఉప్పును సరిపడా వేసుకుంటేనే ఆ వంటలు రుచిగా ఉంటాయి..అయితే కొంతమంది సాల్ట్ ను వాడితే, మరికొందరు కళ్లు ఉప్పును ఎక్కువగా వాడుతారు.. అయితే కళ్లు ఉప్పును వాడే వారు కొన్ని విషయాలను తప్పక తెలుసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..ఈ ఉప్పును ఎక్కువగా ఆయుర్వేద మందుల తయారీలో ఉపయోగిస్తున్నారు. ఈ ఉప్పులో మెగ్నీషియం, పొటాషియం ఎక్కువగా ఉంటాయి. జీర్ణక్రియ మెరుగు పరిచి తీసుకున్న ఆహారం బాగా జీర్ణం అయ్యేలా చేసి కడుపుకు సంబంధించిన సమస్యలు ఏమీ లేకుండా చేస్తుంది.. ఈ ఉప్పులో ఉండే పోటాషియం రక్త పోటును నియంత్రిస్తుంది.. శరీరంలో రోగనిరోధక వ్యవస్థ బలంగా ఉండేలా చేస్తుంది.. అలాగే నిద్రలేమి సమస్యలను తగ్గిస్తుంది. ఈ ఎండాకాలంలో డీహైడ్రేషన్ అవ్వకుండా చేస్తుంది.. ఒక గ్లాస్ గోరువెచ్చని నీటిలో అర స్పూన్ ఉప్పును కలిపి బాగా కరిగాక తాగితే మానసిక ఒత్తిడి దూరమై ప్రశాంతత కలుగుతుంది. స్నానం చేసే నీటిలో ఈ ఉప్పును వేసి స్నానం చేస్తే చర్మంపై ఉన్న మురికి త్వరగా పోతుంది.. అలాగే షాంపులో కాస్త ఉప్పు వేసి తల స్నానం చేస్తే జుట్టు రాలే సమస్యలు కూడా తగ్గిపోతాయి.. గొంతు ఇన్ఫెక్షన్స్ రాకుండా చేస్తుంది. ఇంకా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు.